News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 01 | సంచిక :315 | ఖమ్మం | సోమవారం,డిసెంబర్ 25, 2023 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# పాలనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- 28 నుంచి జనవరి 6 దాకా దరఖాస్తులు
- అమలుకు నియోజకవర్గానికో అధికారి
- ప్రతి నాలుగు నెలలకూ ఒకసారి సమీక్షిస్తాం
- డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం మోపండి
- నకిలీ విత్తనాలకు కంపెనీల ఓనర్లనే బాధ్యులను
- చేయాలి.. ఆస్తుల్ని జప్తు చేసి పరిహారం ఇవ్వాలి
- అవసరమైతే ఆ మేరకు చట్టాన్ని సవరిద్దాం
- ఫ్రెండ్లీ పోలీసింగ్ క్రిమినల్స్‌తో కాదు పౌరులతో
- మీకు పనిలో ఇబ్బందులుంటే బదిలీలు చేస్తాం
- కలెక్టర్లు, ఎస్పీల కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి
- 2 రోజుల ముందే అప్లికేషన్లు.. రేషన్‌కార్డే ఆధారం
- గడువు తర్వాత కూడా చాన్స్.. అందరికీ పథకాలు
- ధరణిపై ఆధారాలతో ప్రజల ముందుకు: పొంగులేటి
- పాత ప్రభుత్వ పద్ధతులను వదులుకోవాలి: భట్టి

**అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. అలాంటివాటిని చూపించి అభివృద్ధి జరిగిందని ఎవరైనా భ్రమపడితే దానివల్ల పేద ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదు. చివరి వరుసలో ఉన్న పేదవారికి సంక్షేమ పథకాలు అందినప్పుడే ఈ రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందినట్లు కాంగ్రెస్ భావిస్తుంది. చివరి వరుసలో నిలబడ్డ తండాలు, గూడేలు, పల్లెల్లో ఉండే ప్రతి పేదవాడికీ సంక్షేమ పథకాలు చేరాలి. అందుకు వారధులు మీరే.**

**- కలెక్టర్లు, ఎస్పీలతో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి**

సీకే న్యూస్ హైదరాబాద్ : ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకూ రాష్ట్రంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని అమలు చేయాలని.. ఆ సమయంలో ప్రభుత్వ పథకాలకు సంబంధించిన వినతిపత్రాలు, దరఖాస్తులను స్వీకరించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. ఆదివారం ఆయన సచివాలయంలో కలెక్టర్లు, ఎస్పీలతో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు, సీఎస్ సహా వివిధ శాఖల అ?ధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేయదల్చిన ఆరు గ్యారెంటీలు, నిర్ణయాలు, ప్రభుత్వ విధానాల గురించి అధికారులకు సీఎం వివరించారు. సచివాలయంలో ఏ నిర్ణయం జరిగినా క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లది, పోలీస్ అధికారులదేనని గుర్తుచేశారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలు నిర్వహించి నిజమైన లబ్ధిదారులను గుర్తించి, నిస్సహాయులకు సహాయం అందించాలనే ఆలోచనతో, ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా రెవెన్యూ శాఖ గ్రామసభలను నిర్వహిస్తుందని.. దాన్ని పోలీసు శాఖ జాగ్రత్తగా అమలు చేయాలని సూచించారు. నిర్దేశించిన రోజుల్లో నిత్యం రెండు గ్రామాల్లో రెండు సభలు నిర్వహించాల్సి ఉంటుందని చెప్పారు. మండలంలో రెండు బృందాలు ఉంటాయని.. ఒక బృందానికి ఎమ్మార్వో, మరో బృందానికి ఎంపీడీవో బాధ్యత తీసుకుంటారని తెలిపారు. ప్రతి అధికారీ రెండు గ్రామాలకు వెళ్లాలని, ఉదయం 8 నుంచి 12 గంటల వరకు ఒక గ్రామం, తిరిగి మళ్లీ మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ మరొక గ్రామంలో అప్లికేషన్లు తీసుకోవాలని వివరించారు. పోలీసుశాఖతో పాటు స్పెషల్ ఆఫీసర్లు స్థానికంగా సమన్వయం చేసుకోవాలని, గ్రామాల్లో ఒక ప్రణాళికతో సభ నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో మహిళలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం సజావుగా జరగడానికి 119 శాసనసభ నియోజకవర్గాలకు 119 మంది ప్రత్యేక అధికారులను నియమిస్తామన్నారు.

**నోట్ పంపిస్తాం..**

ప్రభుత్వం ఉద్దేశాలు, లక్ష్యాలు ఏమిటి? వాటిని

వివరాలు 2లో..

# రేషన్‌కార్డే ఆధారం

**6 గ్యారెంటీలకు 28 నుంచి దరఖాస్తుల స్వీకరణ**

**జనవరి 6 వరకూ దరఖాస్తుకు అవకాశం**

**గడువులోపు దరఖాస్తు ఇవ్వకపోయినా ఆందోళన వద్దు**

**ఆ తర్వాత కూడా అధికారులకు ఇచ్చి రశీదు తీసుకోవచ్చు**

హైదరాబాద్, : ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుకు సంబంధించి డిసెంబరు 28 నుంచి జనవరి 6వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆ సమావేశం వివరాలను సచివాలయ మీడియా పాయింట్‌లో పొంగులేటి విలేకరులకు వివరించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల గుమ్మం వద్దకే పాలన వెళ్తుందని, ఎన్నికల వేళ హామీ

వివరాలు 2లో..



## పెరుగుతున్న పోషకాహారం కేసులు..



సీకే న్యూస్ హైదరాబాద్ : మహారాష్ట్రలో పెరుగుతున్న టీబీ కేసులు ఇప్పటికే కలవరపె డుతుండగా.. ఇప్పుడు మరో వార్త వైరల్ అవుతోంది. థానే జిల్లాలో వెయ్యి కంటే ఎక్కువ పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారట. ప్రస్తుతం జిల్లాలో 83 తీవ్రమైన పోషకాహార లోపం కేసులు, 1,161 సాధారణ పోషకాహార లోపం కేసులు నమోదయ్యాయని ఇటీవలే ఓ అధికారిక ప్రకటన కూడా వెలువడింది. పోషకాహార లోపాన్ని అంతం చేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని

వివరాలు 2లో..

## కేసీఆర్ పరిపాలకుడు కాదు.. విధ్వంసకారుడు



సీకే న్యూస్ హైదరాబాద్ :మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలకుడు కాదు.. విధ్వం సకారుడు అని ఆరోపించారు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి. కేసీఆర్ పాలన అయిపోయిందని వదిలిపె ట్టవద్దన్నారు. అయినా ఎలా వదిలిపెడతాం..? అని కామెంట్స్ చేశారు. రెవెన్యూ, ఆర్థిక, విద్య,, గ్రామ పరిపాలనతో పాటు అన్నింటినీ విధ్వంసం చేశారని ఆరోపించారు. నూతన కలెక్టర్లను రియల్ ఎస్టేట్ ఏజెంట్లుగా కేసీఆర్ మార్చారని చెప్పారు. ఎవరు ఎక్కువ కరప్షన్ చేస్తే వాళ్లకు

వివరాలు 2లో..

# ఇక 'రెజ్లింగ్' జోలికి వెళ్లను

**భారత రెజ్లింగ్ లో కీలక పరిణామం**

**రెజ్లింగ్ వ్యవహారాలకు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నట్టు బ్రిజ్ భూషణ్ వెల్లడి**

**రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడిగా ఉన్నప్పుడు బ్రిజ్ భూషణ్ పై తీవ్రఆరోపణలు**

**మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ దుమారం**



సీకే న్యూస్ హైదరాబాద్ :భారత రెజ్లింగ్ రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇక రెజ్లింగ్ వ్యవహారాలకు వీడ్కోలు పలుకుతున్నానని భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ప్రకటించారు. 12 ఏళ్ల పాటు భారత రెజ్లింగ్ రంగానికి సేవలందించానని, అయితే, పదవీకాలంలో తాను చేసింది మంచో, చెడో కాలమే నిర్ణయిస్తుందని అన్నారు. ఇవాళ్టి నుంచి క్రీడలతో సంబంధం తెంచుకుంటున్నానని, రెజ్లింగ్ వ్యవహారాలకు

వివరాలు 2లో..



# నేడు క్రిస్మస్... ఘనంగా ఏర్పాట్లు

## ముస్తాబైన చర్చిలు

సీకే న్యూస్ హైదరాబాద్ : సోమవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా చర్చిలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. నిర్వాహకులు చర్చిలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఘనం గా ఏర్పాట్లు చేశారు. చర్చిల ఆవరణలో క్రీస్తు జననం గురించిన ప్రతిమలతో ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. ప్రాత:కాల ప్రార్థనలతో వేడుకలు ప్రారంభం కానున్నాయి. అనంతరం బిషపలు, పాస్టర్లు భక్తులకు దైవ సందేశం వినిపించి వ్యాకోపదేశం చేయనున్నారు.

**మెదక్ చర్చికి నూరేళ్లు**

మెదక్ అర్బన్: ఆసియా ఖండంలోనే రెండో అతిపెద్ద చర్చి అయిన మెదక్ సీఎసఐ (చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా) వందో పడిలోకి అడుగుపెట్టింది. ఈ చర్చి నిర్మాణం 1914లో మొదలై 1924లో ముగిసింది.

వివరాలు 2లో..

# తెలంగాణ అప్పు రూ.3.17 లక్షల కోట్లే..

**ప్రభుత్వం మాపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఫైర్**

**శ్వేత పత్రానికి కౌంటర్ గా స్వేద పత్రం విడుదల**

**బీఆర్ఎస్ పాలన దేశ చరిత్రలోనే సువర్ణ అధ్యాయమని వ్యాఖ్య**



సీకే న్యూస్ హైదరాబాద్ :తెలంగాణలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పాలన దేశ చరిత్రలోనే సువర్ణ అధ్యాయమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పదేళ్ల ప్రగతిపై కాంగ్రెస్ ప్రభుత్వం బురద జల్లే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రానికి కౌంటర్ గా తెలంగాణ భవన్ లో ఆదివారం 'స్వేద పత్రం' విడుదల చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ అప్పు కేవలం రూ. 3.17 లక్షల కోట్లేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రం అప్పులను ఎక్కువ చేసి చూపిస్తోందని ఆరోపించారు. తద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, తమను బదనాం చేయాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు.

వివరాలు 2లో..

# పాలనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- మొదటి పేజీ తరువాయి
ఏ రకంగా అమలు చేయబోతున్నామనే విషయాలతో కూడిన ఒక నోట్‌ను పంపిస్తామని.. గ్రామసభ మొదలుపెట్టే ముందు దాన్ని చదివి వినిపించాలని సీఎం సూచించారు. నిరక్షరాస్యుల దరఖాస్తులను అంగన్‌వాడీ, ఆశావర్కర్లు నింపి ఇచ్చేలా చూడాలన్నారు. గ్రామసభల్లో అప్పటికప్పుడు అప్లికేషన్లు ఇస్తే గందరగోళం నెలకొనే ప్రమాదం ఉన్నందున.. దరఖాస్తులను ముందే గ్రామాలకు పంపి, ఆ విషయాన్ని చాటింపు ద్వారా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఆయా గ్రామాల్లోని అమరవీరుల కుటుంబాలు, ఉద్యమకారులపై ఉన్న ఎఫ్ఐఆర్‌లు, కేసుల వివరాలు తీసుకురావాలన్నారు. వచ్చిన దరఖాస్తులను డిజిటైజ్ చేసి పంపిస్తే ప్రభుత్వం వాటిని పరిశీలించి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందని స్పష్టం చేశారు. కాగా.. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే పౌరులతో ఫ్రెండ్లీగా ఉండాలి తప్ప నేరగాళ్లతో, గంజాయి, కొకైన్ వాడే వాళ్లతో కాదని సీఎం రేవంత్ పోలీసు అధికారులను ఉద్దేశించి అన్నారు. సామాన్య పౌరుడు పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వస్తే కూర్చోబెట్టి మర్యాదగా వారి సమస్యను అడిగి తెలుసుకోవడమే ఫ్రెండ్లీ పోలీసింగ్ అన్నారు. రాష్ట్రంలో చిన్నచిన్న పట్టణాల్లో సైతం మాదకద్రవ్యాలు దొరుకుతున్నాయని.. జూనియర్ కాలేజీలు, స్కూళ్లలో సైతం మత్తుపదార్థాలు అందుబాటులోకి వచ్చాయని రేవంత్ ఆందోళన వ్యక్తం చేశారు. పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉందని.. ఇలాంటివాటిని తమ ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లోనూ క్షమించదని పేర్కొన్నారు. పోలీసు అధికారులు గతంలో తీవ్రవాదులను ఎలా ఏరివేశారో.. డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించేందుకు కూడా అదే స్థాయిలో కృషిచేయాలని, రాష్ట్ర సరిహద్దుల్లోనే వాటిని అడ్డుకోవాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక అధికారులను నియమిస్తామన్నారు. డ్రగ్స్ విషయంలో కళ్లముందు కుప్పకూలిపోయిన పంజాబ్ రాష్ట్రం కనిపిస్తోందని.. తెలంగాణ ఇపుడు పంజాబ్ దిశగా పయనిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి అనే పదమే రాష్ట్రంలో వినిపించకూడదని స్పష్టం చేశారు. మత్తుపదార్థాల విషయంలో పోలీసులు చాలా కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఈ విషయంలో ఎంత పెద్దవాళ్లయినా, వారి నేపథ్యం ఏదైనా ఎవ్వరినీ ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. ఈ విషయంలో పోలీసులకు సంపూర్ణ అధికారం ఇస్తున్నట్టు తెలిపారు. గంజాయి మన రాష్ట్రంలో పండించేది తక్కువే అయినా.. వినియోగం ఎక్కువైందని ఆందోళన వెలిబుచ్చారు. అది ఏవోబీ ప్రాంతం నుంచి వస్తోందా? వస్తే ఎలా వస్తోంది? అనే అంశంపై పోలీసులు క్షుణ్నంగా పరిశీలించాలన్నారు. అలాగే.. 31 రాత్రి హైదరాబాద్‌లో నిర్వహించబోయే సన్‌బర్న్ పార్టీకి అనుమతి లేదని, అయినా బుక్ మై షో లాంటి ప్లాట్‌పామ్స్‌పై దానికి టికెట్లు విక్రయిస్తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి ప్లాట్‌ఫామ్స్‌పై విచారణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈవెంట్లను ఆదాయవనరుగా చూడొద్దని, వాటిని జల్లెడ పట్టాలని.. అవి యువతను పెడత్రోవ పట్టిస్తున్నాయని వ్యాఖ్యనించారు. హుక్కా సెంటర్స్, పబ్స్‌లో జరిగే వ్యవహారాలు, సన్‌బర్న్ లాంటి పార్టీలను గోవా, మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాలు నిషేధించాయని గుర్తుచేశారు. అలాగే, సైబర్ నేరాలపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు.

**నకిలీ విత్తనాలు టెర్రరిజం కంటే ప్రమాదం**

నకిలీ విత్తనాలు టెర్రరిజం కంటే ప్రమాదకరమైనవని.. రైతుల ఆత్మహత్యలకు అవే ప్రధాన కారనమని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ విత్తనాలు విక్రయించేవారిపై రౌడీషీటర్ల మాదిరి కేసులు పెట్టాలని.. ఈ సమస్యను ఉక్కుపాదంతో అణచి వేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నకిలీ విత్తనాలకు కంపెనీల ఓనర్లనే బాధ్యులను చేసి.. రైతులకు నష్టపరిహారం ఇవ్వడానికి వారి ఆస్తులను రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద జప్తు చేసినప్పుడే ఈ సమస్యను అరికట్టడం సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. చట్టంలో ఆ అవకాశం లేకుంటే చట్టాన్ని సవరించుకుందామన్నారు. అలాగే.. ప్రభుత్వ విధానాలను అమలు పరిచే క్రమంలో అధికారులకు ఇబ్బంది అనిపిస్తే ఆ విషయాన్ని సీఎసకు, డీజీపీకి తెలియపర్చాలని సీఎం సూచించారు. పనిచేస్తున్న చోట ఇబ్బందిగా ఉంటే.. అక్కడి నుంచి వేరే చోటుకుబదిలీ చేయడానికి, బాధ్యతల నుంచి మార్చడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదని అధికారులకు తెలిపారు. ప్రతి నాలుగు నెలలకూ ఒకసారి గ్రామ సభల వ్యవస్థను సమీక్షించుకుందామన్నారు. ప్రభుత్వం చాలా ఓపెన్ మైండ్‌తో ఉన్నదని, ప్రజలకు పాలన మంచిగా అందించే విషయంలో అ?ధికారుల సూచనలను కూడా స్వీకరిస్తుందని అన్నారు. విధి నిర్వహణలో కచ్చితంగా వ్యవహరించిన ఎస్.ఆర్ శంకరన్‌ను కూడా అధికారులకు సీఎం గుర్తుచేశారు. నిత్యం ఆయన్ను గుర్తుతెచ్చుకుంటే తప్పకుండా విధానంలో మార్పు వస్తుందని, అది ప్రజలకు ఉపయోపడుతుందని అన్నారు. అధికారులు ప్రజలచేత శభాష్ అనిపించుకున్నంతకాలం ప్రభుత్వం వారితో ఫ్రెండ్లీగా ఉంటుందని.. పాలనలో నిర్లక్ష్యం వహించినా, ఉద్దేశపూర్వకంగా ఏవైనా నిర్ణయాలు తీసుకున్నా వాటన్నింటినీ సమీక్షిస్తుందని హెచ్చరించారు. అధికారుల్లో మానవీయ కోణం ఉండాలని.. దానివల్ల పేదల సమస్యలకు పరిష్కారం చూపించే అవకాశం 99% ఉంటుందని అభిప్రాయపడ్డారు. రూల్స్‌ను అమలు చేస్తున్నామని అనుకోవడం కంటే కూడా.. "ఈ కుర్చీలో కూర్చున్నది ప్రజల సమస్యలను పరిష్కంచడానికే"ననే విషయాన్ని గుర్తుంచుకోవాలని అ?ధికారులకు సూచించారు. దేశంలోని మిగతా రాష్ట్రాలతో పోలిస్తే.. తెలంగాణకు ప్రత్యేకత ఉన్నదన్నారు. ఇక్కడి డీఎన్ఏ దేనినైనా సహిస్తుందిగానీ, స్వేచ్ఛను హరించాలన్న ఆలోచనను సహించదన్నారు. సామాజిక న్యాయాన్ని దెబ్బతీసే విధానంతో ముందుకెళ్లినా.. సమానమైన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకోకున్నా ఇక్కడి ప్రజల రియాక్షన్ కఠినంగా ఉంటుందన్నారు.

# రేషన్‌కార్డే ఆధారం

- మొదటి పేజీ తరువాయి
ఇచ్చిన 6 గ్యారెంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆరు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులను ప్రజలకు ఒకటి, రెండ్రోజుల ముందుగానే అందించనున్నట్టు పేర్కొన్నారు. డిసెంబరు 28 నుంచి జనవరి 6వరకు గ్రామ, పట్టణాల్లో నిర్వహించబోయే 'ప్రజాపాలన' సభల్లో దరఖాస్తులను తీసుకుంటామన్నారు. రేషన్‌కార్డు ఆధారంగా అర్హులు అందరూ గ్రామసభల్లో దరఖాస్తులు అందజేయాలని ప్రజలకు సూచించారు. దరఖాస్తులను అధికారులకు అందించిన తరువాత, ఒక రశీదు ఇస్తారని తెలిపారు. చిన్న గ్రామాలే కాదు.. చెంచు గూడేలు, 10 ఇళ్లు ఉన్న ప్రాంతాలకు వెళ్లి మరీ దరఖాస్తులను స్వీకరిస్తామని స్పష్టం చేశారు.

ప్రతి రోజూ ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఒకవేళ ఎవరైనా అర్హులు గడువులోపు దరఖాస్తులు ఇవ్వలేకపోయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆ తరువాత కూడా సంబంధిత అధికారులకు దరఖాస్తులు ఇచ్చి రశీదు తీసుకోవచ్చని, గ్రామాల్లో అందరి నుంచి దరఖాస్తులు స్వీకరించిన తర్వాతే పథకాల అమలు ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా రెండు రోజుల్లో వెబ్‌సైట్‌ను మూసివేయబోమన్నారు. ప్రజాపాలన సభల నిర్వహణకు అవసరమైన నిధులను కూడా సీఎం విడుదల చేశారని, దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారని తెలిపారు. తాజా సమావేశంలో సీఎంతోసహా, కేబినేట్ మంత్రులందరూ అధికారులు చెప్పింది విన్నారని, అలాగే తమ ప్రభుత్వ ప్రాథమ్యాలను వారికి వివరించినట్లు పేర్కొన్నారు. తమది గత ప్రభుత్వంలా కాదని, గతంలో మాదిరిగా చెప్పింది విని... అదే అమలు చేయాలనే విధానం తమకు లేదని స్పష్టం చేశారు. ఆరు గ్యారెంటీల్లో రెండింటిని ఇప్పటికే అమలు చేస్తున్నామని, వాటిలో మహాలక్ష్మి పథకానికి అద్భుత స్పందన వస్తోందని తెలిపారు. భవిష్యత్తులోనూ తాము ప్రకటించిన పథకాల ఫలితాలు ఎలా ఉన్నాయనే అంశాన్ని ఎప్పటికపుడు తెలుసుకుంటామన్నారు.

**రాష్ట్రంలోకి డ్రగ్స్ రాకుండా కట్టడి**

ధరణి పోర్టల్‌తోనూ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పొంగులేటి చెప్పారు. ఈ పోర్టల్‌తో సామాన్యులకు ఒరిగిందేమీ లేదని, ధరణిని అడ్డుపెట్టుకుని గత పాలకులు ప్రభుత్వ భూములను కబ్జా చేసి రెగ్యులరైజ్ చేయించుకున్నారని ఆరోపించారు. మరికొన్ని ప్రాసెసలో ఉన్నాయని, వాటన్నింటిపై ప్రభుత్వం దృష్టి సారించిందని, వాటిని రాబట్టేలా చర్యలుంటాయని స్పష్టం చేశారు. ధరణిని ప్రక్షాళన చేసి, లోపాలను సరిదిద్ది సామాన్య ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. పూర్తి స్థాయి ఆధారాలతో ప్రజల ముందుకొచ్చి ధరణిపై మాట్లాడుతామన్నారు. సమావేశంలో డ్రగ్స్, నకిలీ విత్తనాల అంశంపైనా ముఖ్యమంత్రి అధికారులతో చర్చించినట్లు పొంగులేటి తెలిపారు. ఈ విషయంలో పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని, డ్రగ్స్ మహమ్మారిని రాష్ట్రంలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించినటు పేర్కొన్నారు. యువతకు డ్రగ్స్ ఎంత ప్రమాదకరమో.. నకిలీ విత్తనాలు కూడా రైతులకు అంతే ప్రమాదకరమని, వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు. ప్రభుత్వానికి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులే కళ్లు, చెవుల వంటి వారని, గత ప్రభుత్వంలో మాదిరిగా కాకుండా ప్రజలకు మంచి చేసేలా నడుచుకోవాలని స్పష్టంగా తెలిపామన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరేలా తమ ప్రభు త్వం నడుచుకుంటుందన్నారు.

**రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టడం అభివృద్ధా?**

ధరణిని రద్దు చేస్తామంటున్న కాంగ్రెసను బంగాళాఖాతంలో కలపాలన్న కేసీఆర్‌నే.. ప్రజలు బంగాళాఖాతంలో కలిపేశారని పొంగులేటి చెప్పారు. ధనిక రాష్ట్రాన్ని రూ. 6.71లక్షల కోట్ల అప్పుల్లో నెట్టివేయడం అభివృద్ధా? అని ప్రశ్నించారు. ఆస్తులు సృష్టించామని గత పాలకులు చెబుతున్నారని ఓ విలేకరి అడగ్గా.. మంచిగా ఉన్న సచివాలయాన్ని కూల్చి భవనం నిర్మిస్తే అది అభివృద్ధా? అని పొంగులేటి నిలదీశారు. లక్షల కోట్ల అప్పులు చేసి ఇవాళ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం విద్య, వైద్యం సహా అన్ని అంశాలపై పకడ్బందీగా వ్యవహరిస్తుందని, ఎవరిపైనా కక్షపూరిత చర్యలుండవని, అదే సమయంలో తప్పు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు.

# నేడు క్రిస్మస్... ఘనంగా ఏర్పాట్లు

- మొదటి పేజీ తరువాయి
అప్పట్లో ఈ చర్చి నిర్మాణానికి 14లక్షలు అయినట్లు అంచనా. చర్చి 100వ పడిలోకి అడుగిడుతున్న సందర్భంగా ఏడాదిపాటు సంబురాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రైస్తవులకు సీఎం రేవంత్ క్రిస్మస్ శుభాకాంక్షలు సోమవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని సీఎం రేవంత్ రెడ్డి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం, సహనం వంటి ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమన్నారు. రాష్ట్రంలో సెక్యులర్ ప్రభుత్వం ఏర్పడిందని, మతసామరస్యాన్ని కాపాడుకుంటూ, పరిపాలన ప్రజాస్వామికంగా, పారదర్శకంగా కొనసాగిస్తామని అన్నారు. క్రైస్తవ కుటుంబాలు ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకోవాలని, క్రీస్తు మార్గాన్ని అనుసరించి సమాజ అభివృద్ధికి అందరూ పాటుపడాలని ఆకాంక్షించారు.

## ఇక 'రెజ్లింగ్' జోలికి వెళ్లను

- మొదటి పేజీ తరువాయి
తనకు ఇక సంబంధం లేదని బ్రిజ్ భూషణ్ స్పష్టం చేశారు. ఇకమీదట భారత రెజ్లింగ్ వ్యవహారాలను కొత్తగా ఎన్నికైన కార్యవర్గం చూసుకుంటుందని తెలిపారు. తాను బీజేపీ ఎంపీగా ఉన్నానని, ఎన్నికలు సమీపిస్తున్నందున తాను రాజకీయ కార్యకలాపాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని బ్రిజ్ భూషణ్ వివరించారు. తనపై ఇతర బాధ్యతలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో సమావేశం అనంతరం బ్రిజ్ భూషణ్ ఈ వ్యాఖ్యలు చేశారు. బ్రిజ్ భూషణ్ భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడిగా ఉన్న సమయంలో మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని తీవ్ర ఆరోపణలు రావడం తెలిసిందే. ప్రముఖ రెజ్లర్లు ఈ ఆరోపణలు చేయడం, బ్రిజ్ భూషణ్ బీజేపీ ఎంపీ కావడం... తదితర కారణాలతో ఈ అంశం రాజకీయ రంగు పులుముకుంది. విపక్షాలు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపై దుమ్మెత్తిపోశాయి. బ్రిజ్ భూషణ్ ను పదవి నుంచి తప్పించాలని రెజ్లర్లు, పార్టీలు డిమాండ్ చేయడమే కాదు, ఢిల్లీలో ఆందోళనలు కూడా నిర్వహించారు. తాజాగా, బ్రిజ్ భూషణ్ సన్నిహితుడైన సంజయ్ సింగ్ భారత రెజ్లింగ్ సమాఖ్య నూతన అధ్యక్షుడిగా ఎన్నికవడంతో మరోసారి దుమారం రేగింది. తాము రెజ్లింగ్ లో కొనసాగబోవడంలేదని మహిళా రెజ్లర్ సాక్షి మాలిక్ ప్రకటించగా, తన పద్మశ్రీ పురస్కారాన్ని వెనక్కి ఇచ్చేస్తున్నట్టు స్టార్ రెజ్లర్ భజరంగ్ పునియా పేర్కొన్నాడు. ఈ క్రమంలో, నిబంధనలు ఉల్లంఘించిందంటూ భారత రెజ్లింగ్ సమాఖ్య నూతన కార్యవర్గాన్ని కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ సస్పెండ్ చేసింది. ఈ నేపథ్యంలోనే, ఇక రెజ్లింగ్ వ్యవహారాలకు దూరంగా ఉండాలని బ్రిజ్ భూషణ్ కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

## పెరుగుతున్న పోషకాహారం కేసులు..

- మొదటి పేజీ తరువాయి
జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) మనుజ్ జిందాల్ తెలిపారు. అంతకుముందు ఆయన జిల్లాలోని షాహాపూర్ తాలూకాలో పోషకాహార లోపంతో బాధపడుతున్న కొంతమంది పిల్లల కుటుంబాలను పరామర్శించారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారుల సంఖ్యను తగ్గించేందుకు జిల్లాలో 'కుపోషణ్ ముక్తిసతి దత్తక్-పాలక్ అభియాన్' అనే స్కీంను చేపట్టామని, ప్రభుత్వ అధికారులు ఒక్కొక్కరిని దత్తత తీసుకుని అతని/ఆమె సంరక్షణ బాధ్యతలు చేపడతారని ఆ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సీఈవో గ్రామాల్లోని ప్రజారోగ్య కేంద్రాలు, శిశు వైద్య కేంద్రాల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. దత్తత తీసుకున్న పిల్లలతో ప్రతి 15 రోజులకోసారి అధికారులు టచ్‌లో ఉండాలని, అలాగే అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా (గుర్తింపు పొందిన సామాజిక ఆరోగ్య కార్యకర్త), వైద్యులు, నర్సులు, సూపర్‌వైజర్లు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను ప్రతిరోజూ సందర్శించి వారిని చెక్ చేయాలని ఆదేశించారు.

## కేసీఆర్ పరిపాలకుడు కాదు.. విధ్వంసకారుడు

- మొదటి పేజీ తరువాయి
ప్రమోషన్ ఇచ్చి హైదరాబాద్ లో వేశాడని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల కంటె ఎక్కువ వనరులు ఉన్న దేశం భారతదేశం అని చెప్పారు. కేసీఆర్.. రాష్ట్రాన్ని అనేక విధాలుగా దోచుకున్నారని ఆరోపించారు ఆకునూరి మురళి. కేసీఆర్ రాజకీయం, అవినీతి చేశాడు అని అన్నారు. ఇప్పుడు కొత్త దొంగలు రాకుండా చూసుకోవాలని పిలుపునిచ్చారు. పాత దొంగలు కొన్ని నేర్పి వెళ్లారని, వాళ్లలాంటి వారి నుంచి తెలంగాణను కాపాడుకోవాలని కోరారు. కేసీఆర్ పాలనలో ఏ ఒక్క శాఖలో అవినీతి లేకుండా లేదన్నారు.

"రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సోమేష్ కుమార్ అవినీతి పరుడే.. నేను కాదు అనను.. ఆయన ఎప్పుడో బీహార్ వెళ్లాడు.. కేసీఆర్ కి పరిపాలన అంటే చిరాకు.. కనీసం 90 వేల ఫైళ్లు చూడకుండా వెనక్కి పంపేవాడు" అని కామెంట్స్ చేశారు. రెవెన్యూశాఖ బలోపేతం కోసం ఒక కమిటీ వేయాలని కోరారు. హైదరాబాద్ బేగంపేట ది హరిత ప్లాజాలో తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతంపై చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి, ప్రొఫెసర్ కోదండరాం, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లచ్చిరెడ్డి హాజరయ్యారు.

## తెలంగాణ అప్పు రూ.3.17 లక్షల కోట్లే..

- మొదటి పేజీ తరువాయి
తెలంగాణ ప్రగతి ప్రస్థానంపై తెలంగాణ భవన్ లో కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణను విఫల రాష్ట్రంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తోందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతాన్ని ఇదే కాంగ్రెస్ నేతలు విధ్వంసం చేశారని ఆరోపించారు. విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని నడిపించిన బీఆర్ఎస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. శ్వేతపత్రాల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రంలో పేర్కొన్న అప్పుల గురించి ప్రస్తావిస్తూ.. తెలంగాణ మొత్తం అప్పులు రూ. 6,71,757 కోట్లని చెప్పడం పూర్తిగా అబద్ధమని కేటీఆర్ చెప్పారు. 2014-15 నాటికి రాష్ట్ర రుణం రూ. 72,658 కోట్లు ఉండగా.. ప్రస్తుతం తెలంగాణ అప్పు 3.17 లక్షలకు చేరిందని వివరించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులను, జరిగిన అభివృద్ధిని పోల్చి చూడాలని హితవు పలికారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, చేపట్టిన కార్యక్రమాలతో ప్రత్యేక రాష్ట్రంలో పేదరికం తగ్గి తలసరి ఆదాయం పెరిగిందని చెప్పారు. 2013లో తెలంగాణ ప్రాంతంలో పేదరికం 21 శాతం ఉండగా.. 2023 నాటికి ప్రత్యేక రాష్ట్రంలో పేదరికం 5శాతానికి తగ్గిందని వివరించారు. 2014లో 1.14 లక్షలుగా ఉన్న తలసరి ఆదాయం ప్రస్తుతం 3.17 లక్షలకు చేరిందని కేటీఆర్ తెలిపారు.

## లిఫ్ట్ లో చిక్కుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత... డోర్లు బద్దలు కొట్టి బయటికి తీసుకువచ్చిన సిబ్బంది

సికింద్రాబాద్ పరిధిలోని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత లాస్య నందిత ఓ కార్యక్రమానికి వెళ్లి లిఫ్ట్ లో ఇరుక్కుపోయారు. లాస్య నందిత బోయిన్ పల్లిలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె లిఫ్ట్ ఎక్కారు. అయితే, ఆ లిఫ్ట్ ఓవర్ లోడ్ కారణంగా ఒక్కసారిగా కిందికి పడిపోయింది. ఎమ్మెల్యే లాస్య నందిత లిఫ్ట్ లో చిక్కుకుపోవడంతో అక్కడున్న అందరిలోనూ ఆందోళన వ్యక్తమైంది. వెంటనే అప్రమత్తమైన ఎమ్మెల్యే సిబ్బంది అందుబాటులో ఉన్న వస్తువులతో లిఫ్ట్ డోర్లను బద్దలు కొట్టారు. దాంతో ఎమ్మెల్యే లాస్య నందిత సురక్షితంగా లిఫ్ట్ నుంచి బయటికి వచ్చారు. దాంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# లోక్ అదాలత్ విజయవంతానికి సమిష్టి కృషి అవసరం

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజ్





**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 24 :** జాతీయ లోక్ అదాలత్ విజయవంతానికి సంబంధిత శాఖలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ జయరాజ్ కోరారు. శనివారం స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో జిల్లాలోని న్యాయమూర్తులు, సివిల్, ట్రాఫిక్ పోలీసులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు ఎ. జయరాజు మాట్లాడుతూ ఈ నెల 30న భువనగిరి , ఆలేరు, రామన్నపేట, చౌటుప్పల్ కోర్టుల్లో నిర్వహించే జాతీయ లోక్ ఆదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికై న్యాయమూర్తులు, పోలీసు యంత్రాంగం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ లోక్ ఆదాలత్ లలో రాజీ పడదగు అన్ని క్రిమినల్, సివిల్ కేసులు ,భూ సేకరణ, ట్రాఫిక్ చాలాన్ , మరియు టెలిఫోన్, బ్యాంకు వారికి ఋణ బకాయి చెల్లింపుల వివాదాలను పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు. ఆయా కోర్టుల పరిధులలో ప్రి సిట్టింగ్స్ కూడా ఏర్పాటు చేసి కేసుల త్వరిత పరిష్కానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశములో పాల్గొన్న న్యాయమూర్థులకు, పోలీసులకు తగు సూచనలు చేసారు.ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె. మారుతి దేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి కె. దశరథ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ డి. నాగేశ్వర్ రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ జి. కవిత, సివిల్ మరియు ట్రాఫిక్ పోలీసులు, న్యాయ సహాయ న్యాయవాదులు ఎస్. జైపాల్, జి. శంకర్,వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రామన్నపేట,ఆలేరు, చౌటుప్పల్ న్యాయమూర్తులు పాల్గొన్నారు.

## దుబ్బాకనియోజవర్గ ప్రజలకు క్రిస్మస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు. యూత్ నాయకుడు ..బాను




**సి కే న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ డిసెంబర్ 24 :** దుబ్బాక నియోజకవర్గం ప్రజలకు మరియు దౌల్తాబాద్ మండల్ కెసిఆర్ యూత్ మండల అధ్యక్షుడు భాను మాట్లాడుతు దౌల్తాబాద్ మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు దౌల్తాబాద్ సేవ దళం మండల యూత్ అధ్యక్షుడు భానుప్రసాద్ ప్రపంచవ్యాప్తంగా కులమతాలకు అతీతంగా జరుపుకునే ఏకైక యూనివర్సల్ పండుగ క్రిస్మస్ పండగ. లికరుణ, క్షమా, ఆనందంతో నిండిన ప్రేమను తోటి వారికి అందించాలని ఏసుక్రీస్తు చేసిన బోధనలు మానవులకి ఆదర్శప్రాయం అని అన్నారు.
దేవుని దయతో ఆశీర్వాదం దౌల్తాబాద్ మండల ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రజలలు సుఖసంతోషాలతో ఉండాలి అన్నీ క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా డా. ఎమ్ పి బండి పార్థసారధి రెడ్డి జన్మదిన వేడుకలు.



**సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్:** సత్తుపల్లి పట్టణంలోని క్యాంప్ కార్యాలయం లో ఆదివారం రాజ్యసభ సభ్యులు డా. బండి పార్థసారధి రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిర్వహించడం జరిగింది.తదనంతరం పట్టణంలోని యాచుకులకు , దివ్యాంగులకు దుప్పట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేష్ , గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమ , మండల బి అర్ ఏస్ పార్టీ అధ్యక్షులు రఫీ , ప్రధాన కార్యదర్శి అంకం రాజు ,కౌన్సిలర్లు, నాయకులు, నరకుళ్ళ శ్రీనివాసరావు , అమవరపు కృష్ణారావు , నడ్డి ఆనందరావు , అద్దంకి అనిల్ ,మధు వెదుళ్ళ నాగు , నరసింహారావు ,సూరిబాబు , మిద్దె శ్రీను ,చాంద్ పాష , వల్లభనేని పవన్ , వినుకొండ వెంకటేశ్వరరావు, రాజ్ కుమార్,సతీష్ , కృష్ణ, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయండి





● మంత్రి జూపల్లి కృష్ణారావు
● 35 వేల ఎకరాలకు సాగునీరు అందించడం లక్ష్యంతో లింకు కెనాల్ పనులకు రూపకల్పన
● భూములు కోల్పోతున్న వాళ్లంతా చిన్న సన్నకారు రైతులే
● డిస్ట్రిబ్యూటర్ కింద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సాగునీరందించాలి
● నీటిపారుదల, రెవెన్యూ శాఖ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది
● కలెక్టర్ తో మాట్లాడడానికి కూడా సిద్ధం అంటున్న మంత్రి జూపల్లి కృష్ణారావు
● రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**సీ కే న్యూస్ ప్రతినిధి/కొల్లాపూర్ :** నీటిపారుదలపై సచివాలయంలో ఆదివారం అధికారులతో మంత్రి జూపల్లి సమీక్ష కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాజెక్ట్ ల నిమిత్తం భూసేకరణ పనుల్లో వేగం పెంచాలని, మైనర్ ఇరిగేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు డా. బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పరిధిలోని సింగోటం జలాశయం, జూరాల ఎడమ కాలువ పరిధిలోని గోపాల్ దిన్నె జలాశయాల్ని కలిపే లింకు కెనాల్ పనుల పురోగతి, భూసేకరణపై మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష నిర్వహించారు మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పరిధిలోని సింగోటం జలాశయం నుంచి జూరాల పరిధిలోని గోపాలదిన్నె జలాశయం నింపడం ద్వారా దిగువనున్న 35 వేల ఎకరాలకు సాగునీరు అందించడం లక్ష్యంతో లింకు కెనాల్ పనులకు రూపకల్పన చేశారు అయితే నత్తనడకన పనులు కొనసాగుతుండటంపై మంత్రి ఆరా తీశారు భూసేకరణలో జాప్యం కారణంగా పనులు ఆలస్యం అవుతున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు భూసేకరణ సమస్యలపై ఇప్పటికైనా నీటిపారుదల, రెవెన్యూ శాఖ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, పరిహారం సంగతి తెలితే పనులు వేగం అందుకునే అవకాశం ఉందని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు కెనాల్ నిర్మాణం వల్ల భూములు కోల్పోతున్న వాళ్లంతా చిన్న సన్నకారు రైతులేనని, వారికి సరియైన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు దీనికి సంబంధించి ప్రతిపాదనలను వెంటనే రూపొందించి, నివేదికను సమర్పించాలని చెప్పారు. రెవెన్యూ అధికారుల సమన్వయంతో పని చేసి త్వరితగతిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, దీనిపై తాను కలెక్టర్ తో కూడా మాట్లాడుతానని మంత్రి జూపల్లి తెలిపారు సాధ్యమైనంత త్వరగా భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేసి కెనాల్ పనులు చేపట్టే విధంగా దృష్టి సారించాలన్నారు. ఈ పనులు పూర్తైతే చివరి ఆయకట్టు వరకు నీరందుతుందని పేర్కొన్నారు. 1500 ఎకరాల ఆయకట్టుకు నీరందించే జిల్దార్ తిప్ప చెరువు పనుల పురోగతిపై మంత్రి ఆరా తీశారు. జిల్దార్ తిప్ప చెరువు నింపడానికి ప్యాకేజీ 30తో పాటు బాచారం, యాపట్ల, మారేడ్ మాన్ దిన్నె, జిల్దార్ తిప్ప గ్రామాల పరిధిలోని ఆయకట్టుకు నీరందించే పనులకు సంబంధించి ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. నీటి లభ్యత ఉన్న చోట చెరువుల ద్వారా పూర్తిస్థాయిలో డిస్ట్రిబ్యూటర్ కింద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సాగునీరందించాలని పేర్కొన్నారు. ప్రధానంగా చెరువుల కింద ఎంత ఆయకట్టు ఉందో నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో వాస్తవ వివరాలు అందించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎస్.ఇ. విజయ భాస్కర్ రెడ్డి, ఈఈ శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్ రావులు పాల్గొన్నారు.

## 31 కుటుంబాలకు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పరామర్శ

● నేలకొండపల్లి మండలంలో
● విస్తృత పర్యటన



**సికే న్యూస్ ప్రతినిధి,నేలకొండపల్లి:** కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆదివారం నేలకొండపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన 31 కుటుంబాల వారిని పరామర్శించారు. గువ్వల గూడెం, ఆచార్లగూడెం, ఆరెగూడెం రాజేశ్వరపురం, శంకరగిరితండా, ముటాపురం, చెన్నారం, మంద్రాజుపల్లి, సుర్దేపల్లి, రామచంద్రాపురం, నేలకొండపల్లి గ్రామాల్లో మృతుల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడోద్దని మీ పొంగులేటి శీనన్న అండగా ఉంటారని అభయం ఇచ్చారు. రాష్ట్ర మంత్రిగా శీనన్న అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తారని, ఏ సాయం కావాలన్నా వచ్చి నేరుగా కలవవచ్చని ధైర్యం చెప్పారు. నూతన జంటకు ఆశీర్వాదం..: మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సూరపునేని రామకృష్ణ నివాసానికి వెళ్లి నూతన వివాహ జంట అయిన కుమారుడు, కోడలిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో.. నాయకులు కొడాలి గోవింద్, ఎంపీపీ వజ్జా రమ్య, శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, గుదిమళ్ళ మధు, బెల్లం కృష్ణమూర్తి, బెల్లం వాసు, జావా కృష్ణమూర్తి, మామిడి వెంకన్న, బోయిన వేణు, జెర్రీపోతుల అంజని తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పొంగులేటి ఆర్థిక సహాయం

● నేడు మండలంలో మృతుల కుటుంబాలను పరామర్శించి భరోసా కల్పించిన పొంగులేటి ప్రసాద రెడ్డి

**సికే న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని గువ్వల గూడెం,ఆచర్ల గూడెం,ఆరెగూడెం,రాజేశ్వరపురం,శంకరగిరి తండా చెన్నారం,ముతాపురం మంద్రాజు పల్లి,సుద్దేపల్లి,రామచంద్రపురం నేలకొండపల్లి గ్రామాల్లో వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించి, కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తమ్ముడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఎంపిపి రమ్య,నాయకులు భద్రయ్య,శాఖమూరి రమేష్,సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## జమలాపురం దేవస్థానంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు



**సికే న్యూస్ ప్రతినిధి,ఎర్రుపాలెం:** కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి దంపతులు జమలాపురంలోని శ్రీ వే%శీ%కటేశ్వర స్వామి దేవస్థానాన్ని ఆదివారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రాంగణంలోని గణపతి, ఆంజనేయస్వాములను దర్శించుకునున్నారు. అనంతరం అక్కడి ప్రాంగణంలోని పద్మావతి, అలివేలు మంగమ్మ, శివాలయంలో పూజలు చేసి, వేద పండితుల ఆశీర్వచనాలు పొందారు. పొంగులేటి ప్రసాద్ రెడ్డి కుమారుడు లోహిత్ రెడ్డి వివాహం త్వరలోజరగనుండగా..గర్భగుడిలో స్వామివారి చెంత శుభలేఖను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉ%శీ%డాలని, ఖమ్మం ఉభయ జిల్లాల ప్రజలకు అంతా మంచి జరగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమ%శీ% లో కాంగ్రెస్ నాయకులు డి.శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## అసెంబ్లీ స్పీకర్ ను కలిసిన గోపరాజు పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబరు 24.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి ఈరోజు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాదును సాధారణంగా కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపినారు.

## ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని మర్యాద పూర్వకంగా కలిసిన ఆలేరు ముస్లిం నూతన కమిటీ....






**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 24 :** ఆలేరు పట్టణం కు చెందిన ముస్లిం సోదరులు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ని ఆదివారం రోజన ఆలేరు ముస్లిం కమిటీ నూతనంగా ఎన్నుకోబడ్డ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.నూతన కమిటీ తరపున ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్,మాజీ ఎంపీటీసీ జైనుదిన్,ఎండి గౌస్,ఎండి రఫీ,ఎండి మాకబుల్ మరియు కమిటీ అధ్యక్షులు ఎండి అజమద్ కమిటీ సభ్యులు ఎండి బద్రుదిన్,ఎండి మహాబాద్ బాయ్,అజంసాద్,ఎండి హాలీం,ఎండి ఖలీల్, ఎండి సలీం, మరియు %ంఎ% (మాల) సామజిక వర్గం కు చెందిన పెద్దలు ఈ రోజు %మీారా% గారిని కలిసి పోచమ్మ గుడి ని అభివృద్ధి చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ విషయంలో ఎమ్మెల్యే స్పందించి పనులు మొదలు పెడతామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కుల పెద్దలు, రామ్ చందర్ , వేణు, చింతల నాగరాజ్,మద్దెల కుమార్, సుదర్శన్, బొప్పిడి యాదగిరి, మహిళలు,తదితరులు పాల్గొన్నారు

## ఐ ఎన్ టి యు సి ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం, తుళ్లూరి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 24,** మణుగూరు మండలం పీవీ కాలనీ లోని ఐ ఎన్ టి యు సి ఆఫీస్ లో సింగరేణి ఎన్నికలు 27 డిసెంబర్ 2023 న జరుగుతున్న నేపథ్యంలో గెలుపే లక్ష్యంగా నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో పలు యూనియన్ సంఘాల కార్మికులు కాంగ్రెస్ పార్టీకి అనుబంధ సంఘం అయినటువంటి ఐ ఎన్ టి యు సి పార్టీలోకి చేరినారు వారికి కాంగ్రెస్ ఐ ఎన్ టి యు సి కండువా కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు .ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య.ఈ కార్యక్రమంలో బొగ్గుగని కార్మికులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి నీ గెలిపించండి

- ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి
- సింగరేణి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్ట.



సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.స్థానిక సింగరేణి గేట్ మీటింగ్ లో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి ముఖ్యఅతిథిగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూనియన్ ఐ ఎన్ టి యు సి కార్మిక సంఘాన్ని భారీ మెజారిటీ తో గెలిపించాలి అని సింగరేణి ఉద్యోగస్తులను కోరినరు.

ఎన్నికల ప్రచారం లో భాగంగా సింగరేణి కార్మికులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ 134 సంవత్సరాల సింగరేణి చరిత్ర లో మునుపెన్నాడు లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం తో రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఆశీస్సులతో తో సింగరేణి ఆవిర్భావం నాడు కార్మికులకు సెలవు దినం గా ప్రకటించటానికి కృషి చేస్తాము అని అన్నారు.

సింగరేణి కార్మికుల కాలనీ వాసుల మౌలిక సదుపాయలు, డ్రైనేజి లు, రోడ్లు ను వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తి చేస్తాము అని సింగరేణి కార్మికుల కుటుంబాల ఆరోగ్య సంక్షేమం కొరకు సింగరేణి హాస్పిటల్ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తాము అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో ఐ ఎన్ టి సి గెలిచిన తరువాత పూర్తిస్థాయిలో పలు సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే సమక్షంలో సత్తుపల్లి సింగరేణి ఉద్యోగస్తులు సుమారు 70 మంది ఐ ఎన్ టి యు సి లో చేరినారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యూనియన్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు.

ఈ నెల 26 న దేవాలయంలో చండీహోమం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 24,
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు . అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడి బియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను ధర్మకర్తల మండలి సభ్యులు సందుపట్ల శ్రీనివాస్ రెడ్డి, చింతా నాగరాజు, కిలారు నాగమల్లేశ్వరరావు, గంధం వెంగళరావు పర్యవేక్షించినారు.

### ఈ నెల 26 న దేవాలయంలో చండీహోమం

పౌర్ణమిరోజున నిర్వహించే "చండీహోమం" మంగళవారం రోజున జరుపబడును. ఈ చండీహోమం జరిపించుకున్న భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య, అష్టైశ్వర్యములు కలుగచేయును. ఆర్థిక బాధలు తొలగి, సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు చెబుతున్నాయి. ఈ చండీహోమంలో పాల్గొను భక్తులు ముందుగా కాని అదేరోజు గాని రూ. 2516/- చెల్లించి టికెట్ పొంది, మీ గోత్రనామములు నమోదు చేసుకోవలెను. చండీహోమంలో పాల్గొన్న దంపతులకు శేషవస్త్ర ప్రసాదములతో పాటు ఉచిత అన్నప్రసాదం ఏర్పాటు చేయబడును. ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం లేనివారి పేర సంకల్పం చేసి హోమం చేయబడును. హోమంలో పాల్గొను భక్తులు సాంప్రదాయ దుస్తులు అనగా మగవారు ధోతి, కండువాను ధరించి, ఆడవారు చీర ధరించవలెను. పూర్తి వివరములకు ఫోన్ నెం. 9866923261 లేదా 6303408458 ల వారిని సంప్రదించగలరు.

## 1993 .1994 బ్యాచ్ పూర్వ. విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సి కే న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి.శ్రీనివాస్ డిసెంబర్. 24 :మెదక్ జిల్లా చేగుంట మండల జడ్పీహెచ్ఎస్ స్కూల్ 1994-9195,బ్యాచ్ చేందిన విద్యార్థులు, 28 సంవత్సరాల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థుల కలయిక నేడు గోల్డెన్ ఫంక్షనల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో 1994-1995 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒక బ్యాచ్ గా ఏర్పరచుకొని గత పాత జ్ఞాపకాలు, కష్ట సుఖలను నెమరు వేసుకొని ఆత్మీయ ఆలింగణం చేసుకొని ఆప్యాయతగా పంచుకున్నారు. మరియు వారు మాట్లాడుతూ స్నేహబంధం చాలా గొప్పదని మరియు ప్రతి సంవత్సరము ఇలాగనే పాలుపంచుకోవాలని వారు ప్రసంగంలో తెలిపారు. మరియు మా తోటి స్నేహితులు కష్టాల్లో ఉంటే వారికీ మేము ఆర్థికంగా అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, రహీముద్దీన్, విష్ణువర్ధన్, కృష్ణ, జనార్ధన్, నాగరాజు, సురేష్, షకీల్, రమేష్, నీలాద్రి, రాధా, కల్పన, శ్రీదేవి, లక్ష్మి, నస్రిన్, అనిత, ప్రణీత, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ( టి జేయు ) ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు





సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 24 :జిల్లా కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ ఆధ్వర్యంలోసెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా కేక్ కట్ చేసి క్రైస్తవ జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలు సుఖసంతోషాలతో ఘనంగా జరుపుకోవాలని కోరుకున్నారు.అనంతరం క్రైస్తవ జర్నలిస్టు సహోదరులకు చిన్న బత్తిని మత్యాస్, బైరపాక సిరిల్ లకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ ఖాజా ఫసియుద్దిన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నబత్తిని మత్యాస్, జిల్లా ప్రచార కార్యదర్శి భైరపాక సిరియల్, జిల్లా పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మహమ్మద్ పాషా,గుర్రాల శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా" తెల్లం వెంకట్రావుకి వినతి పత్రం అందజేసిన బి ఎస్ రామయ్య నగర్ గ్రామస్తులు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 24, భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చర్ల మండల పర్యటనలో భాగంగా బి ఎస్ రామయ్య నగర్ గ్రామస్తులు గత 20 సంవత్సరాలుగా మా ఊరికి కరెంటు లేదని మా ఊరికి కరెంటు ఇప్పించాలని గ్రామస్తులు ఎమ్మెల్యేని కలిసి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి కరెంట్ వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చర్ల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోయం రాజా రావు ప్రధాన కార్యదర్శి పోలిన లంక రాజు ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాస్ రెడ్డి చర్ల సర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు పార్టీ సీనియర్ నాయకులు అజీజ్ చింతా నాగబాబు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్ట్ లా భారీ బహిరంగ సభ విజయవంతం



సీ కే న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ డిసెంబర్ :తెలంగాణ హోల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్రంలోని కీలకపాత్రను పోషించి శుక్రవారం రోజున 22వ తేదీ మరియు గవర్నర్ ను కేబినెట్ మంత్రులను రాష్ట్రపతిని కలవడం జరిగింది దానికి మనకు కావాల్సిన కండిషన్లను వారికి వినతి పత్రాలు సమర్పించడం జరిగింది ఐడి కార్డు చూపిస్తే బస్సు ఫ్రీ అక్రిడేషన్ ఉంటే ఫ్లాట్ ఫ్రీ జర్నలిస్టు పిల్లలకు కేజీ టు పీజీ వరకు ఫ్రీగా కార్పొరేట్ హాస్పిటల్ లో హెల్త్ కార్డు ఈ విధంగా కొన్ని అంశాలను 20 అంశాన్ని వాళ్ళ ముందు పెట్టడం జరిగింది మరియు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టులు అందరూ కలిసి మరి వారు వారు అసోసియేషన్ కార్డులు స్వీకరించాలి రేపు సోషల్ మీడియాలకు ఒకవాళ్లు విన్నవించారు ఎందుకంటే పైన ఓ విధంగా హెడ్లైన్ పెట్టి కింద లోపల వేరే వార్తలు పెడుతున్నారు దానికోసం బాగా వాళ్ళు చర్య తీసుకునే ప్రయత్నాలు ఉన్నాయి దయచేసి సోషల్ మీడియాలో యూట్యూబ్ వాళ్ళు గమనించి దాన్ని మానుకోండి లేదంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని చెప్పారు మన కండిషన్లో కూడా వాళ్ళు ఎక్కువ వేయించారు చేసిన వరకైనా సరే నిజాయితీగా పనిచేసే నిజాయితీ కార్డులు పొందే అవకాశాలను కల్పిస్తామని అన్నారు మరి పదేపదే యూట్యూబ్ గురించి వాళ్ళు మాట్లాడడం జరిగింది దానికి మీరు కూడా మన అసోసియేషన్ ద్వారా తెలుసుకొని వాళ్లు మన కాపీ పంపారు ఆ కాపీ కూడా మీకు అందరికీ అసోసియేషన్ కార్డు కావాలన్నారు వాళ్ళ ఆధార్ కార్డు పాస్పోర్ట్ సైజ్ ఫొటోసు ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ చేసి మన అసోసియేషన్ మెదక్ జిల్లా ప్రెసిడెంట్ గారికి అప్పజెప్పగలరు ఫోన్ నెంబర్ 9989312502

## ఘనంగా గీతా జయంతి వేడుకలు

- భగవద్గీత అర్జునుని నిమిత్తమాత్రంగా చేసుకుని లోకానికి బోధించి 5070 సంవత్సరాలు కావస్తోంది
- గీతా జయంతి సందర్భంగా
- యుక్త హర విహారస్య యుక్త చేష్టస్యకర్మసు యుక్త స్వప్నావ బోధస్య యోగో భవతిదుఃఖః



పలమనేర్ నియోజకవర్గం సీ కే న్యూస్ :
**వివరాలు ఇలా ఉన్నాయి**
గీతాజయంతి వేడుకలను ఈరోజు పలమనేరు బసవన్న గుడి వీధిలో అత్యంత ఘనంగా నిర్వహించారు.
పల్లవి, తేజస్వి అనే ఇద్దరు భగవద్గీత ఉపాసకులు గత మూడు సంవత్సరాల నుండి బసవన్న గుడిలో భగవద్గీతను పిల్లలకు బోధిస్తూ ఉన్నారు. ఈరోజు గీతా జయంతి సందర్భంగా, పిల్లల చేత భగవద్గీత పారాయణం చేయించి, 35 మంది విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.
ఈ కార్యక్రమానికి అక్కమహాదేవి మహిళా మండలి వారి సహకారంతో పిల్లలకు బహుమతులు మరియు బసవన్న గుడి కమిటీ వారిచే అతిధులకు మరియు పిల్లల తల్లిదండ్రులకు ప్రసాద వితరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దాదాపు 150 మంది భగవద్గీత బంధువులు పాల్గొన్నారు

## నాయకుడిగా కాదు సేవకుడిగా పనిచేస్తా-ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 24 :బీర్ల ఐలయ్య అలేరు ఎమ్మెల్యే గా గెలుపొంది,ప్రభుత్వ విప్ గా నియామకమైనందుకు యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామరం మండలంలో విజయోత్సవ ర్యాలీ,సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బొమ్మలరామరం మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున్న హాజరైయ్యారు.చీకటిమామిడి గ్రామం నుండి భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ లో బొమ్మలరామరం గుడ్డిబావి చౌరస్తాలో భారీ గజమాల తో సన్మానించారు.అనంతరం సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బీర్ల ఐలయ్య గారిని సన్మానించారు.ఈ సంధర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ...ప్రభుత్వ నిధులతో పాటు నా సొంత నిధుల తో గ్రామాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు.50 వేల మెజార్టీ ఇచ్చి గెలిపించిన బొమ్మలరామరం మండల ప్రజలకు,కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.తన గెలుపుకు కృషి చేసిన ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వారానికి రెండు మూడు రోజులు బొమ్మలరామరం మండలంలో పర్యటిస్తానని తెలిపారు.ప్రతి రోజు ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ నిధులతో పాటు బీర్ల ఫౌండేషన్ తో గ్రామాలు అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ నేత మట్టా దయానంద్ ను కలిసిన ఎన్టీఆర్ ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు గుమ్మా హరి



ఖమ్మం జిల్లా తల్లాడ మండలం సీకే న్యూస్ రిపోర్టర్ :విజయ్ డిసెంబర్ :24: కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ను తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఎన్టీఆర్ ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు గుమ్మా హరి ఆధ్వర్యంలో యూత్ సభ్యులు కలిశారు. ఆదివారం సత్తుపల్లి లోని ఆయన నివాసంలో వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుమ్మా హరి మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి మట్ట రాగమయి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన యూత్ సభ్యులందరికీ అండగా ఉంటానని చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫ్రెండ్స్ యూత్ క్లబ్ సభ్యులు రాగం తంబి, తెల్లబోయిన రాము, తెలి కేశవరపు, ఎస్కే. అలీషా, రామారావు, కోటి, రమేష్, సైదుబాబు, సత్యం, తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి మహా పడిపూజా కార్యక్రమం

**షాద్ నగర్ మున్సిపాలిటీలో పద్మావతి కన్వెన్షన్ హాల్లో**

**ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం డిసెంబర్ 24:(సి కే న్యూస్ )
షాద్ నగర్ మున్సిపాలిటీలో పద్మావతి కన్వెన్షన్ హాల్లోఆదివారం సాయంత్రం అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం గిరీష్ నాయర్ గురు స్వామిగారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు

# ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని సన్మానించిన మున్నూరు కాపు సంఘం సభ్యులు.



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 24 :**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని మున్నూరు కాపు సత్రంలో సంఘం సభ్యులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని సన్మానించారు.ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందినందుకు శుభాకాంక్షలు,తెలిపి ఆలేరు అభివృద్ధికి కృషి చేయాలని మున్నూరుకాపులు కోరారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..నా గెలుపుకు కృషి చేసిన మున్నూరు కాపు కులస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఆలేరు నియోజకవర్గ ప్రజలకి సేవకుడిగా పనిచేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని బీర్ల ఐలయ్య తెలిపారు.

# రైస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి



**సి.కే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:**రైస్ సంస్థ ఆధ్వర్యంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో సాయిరాం నగర్ కాప్రా మున్సిపాలిటీలో గత మూడు నెలలుగా ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టి దిగ్విజయంగా పూర్తి చేసుకోవడం జరిగింది. శిక్షణ తీసుకున్న 30 మంది మహిళలందరికీ ఉచిత కుట్టు మిషన్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ,మరియు ,రైస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఫౌండర్ మొగుళ్ళ అమరేందర్ గౌడ్ ,నరేష్ కుమార్ రెడ్డి , సాయిరాం నగర్ కాలనీ ప్రతినిధులు అశోక్ గౌడ్, అబ్రహం, మాజీ వార్డ్ మెంబర్ మచ్చ శ్రీకాంత్ గౌడ్, గజేందర్ , గోగారావ్, నవీన్, పాపిరెడ్డి, కుమార్,రుక్కయ్య, రంగు వెంకటేశ్వర్లు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సౌజన్య, కుట్టుమిషన్ శిక్షకురాలు శ్రీమతి సరిత , తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళ తను నేర్చుకున్న శిక్షణతో, ఉపాధి పెంచుకుంటూ ఆర్థిక స్వావలంబన సాధించాలని, ప్రతి మహిళ తన కాళ్లమీద తాను నిలబడాలని, ప్రతి ఒక్కరూ మహిళా పారిశ్రామిక వేత్తగా ఎదగాలని కోరారు. అదేవిధంగా రైస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నేర్చుకున్న టువంటి మహిళలందరూ స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా నిలబడాలని, కుట్టు శిక్షణ లో ఫ్యాషన్ డిజైనింగ్ నేర్చుకొని మరింత అభివృద్ధి చెందాలని ,మీయొక్క పిల్లలకు చక్కటి విద్య అందించి, మంచి భవిష్యత్తు అందజేయాలని కోరారు. సంస్థ నిర్వాహకులు మొగుళ్ళ అమరేందర్ గౌడ్ మాట్లాడుతూ మా ఈ రైస్ సంస్థను 2009 లో ప్రారంభించి గ్రామీణ ప్రాంతాలలో మరియు పేద ప్రజలు నివసిస్తున్న అటువంటి పట్టణాలలో విద్య, జీవనోపాదులు, వ్యవసాయం మరియు వైద్యం , ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని అంతేకాకుండా 490 మందికి కుట్టు మిషన్లు అందజేశామని తెలియజేశారు. ఈ సందర్భంగా కుట్టు శిక్షణ నేర్చుకున్న మహిళలు మాట్లాడుతూ మాకు అందించినటువంటి ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ఆర్థికంగా నిలబడగల మని, మా సొంత కాళ్ళ మీద మేము నిలబడతామని, ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించిన రైస్ స్వచ్ఛంద సంస్థ, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. తదుపరి కార్యక్రమం లో భాగంగా ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి సర్టిఫికెట్లు ను అందజేశారు

# భువనగిరి 28 వ వార్డ్ కౌన్సిల్లర్ ఆధ్వర్యంలో మహా పడిపూజ..



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 24:** భువనగిరి పట్టణం లోని 28 వ వార్డ్ లో వార్డ్ కౌన్సిలర్ కైరంకొండ వెంకటేష్ ఆధ్వర్యంలో వారి స్వగృహంలో మహా పడిపూజ 18 వ పాదం మరియు కుమారుడు కైరంకొండ రాజు 1 వ పాదం ని భక్తి శ్రద్దలతో ఘనంగా జరిపించారుఇట్టి కార్యక్రమం లో ఉపేందర్ గురుస్వామి మరియు విశ్వరూప గురుస్వాములు, అయ్యప్ప భక్తులు మరియు వార్డ్ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు..

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతి పత్రం

- కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు మెడికల్ పరీక్షలు నిర్వహించాలి
- సివిల్,ఏఆర్,టిఎస్ఎస్ పి అభ్యర్థులని ఒకేసారి శిక్షణకు పంపించాలి



**సికె న్యూస్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)డిసెంబర్ 24:**2022 తెలంగాణ రాష్ట్ర పోలీస్ కానిస్టేబుల్ నియామక ఉద్యోగ నోటిఫికేషన్ లో ఎంపికైన అభ్యర్థులకు మెడికల్ పరీక్షలు నిర్వహించి సివిల్, ఏఆర్, టిఎస్ఎస్ పి ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులు అందరికి ఒకేసారి ట్రైనింగ్ ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికకు ఎన్నికైన అభ్యర్థులు ఆదివారం మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు మాట్లాడుతూ 2022 తెలంగాణ పోలీస్ కానిస్టేబుల్ నియామక ఉద్యోగ నోటిఫికేషన్ లో భాగంగా ఎంపికైన అభ్యర్థులు రాష్ట్రంలో సుమారుగా 16,000 మంది ఉన్నారని తెలిపారు. ఇట్టి నోటిఫికేషన్ లో భాగంగా ప్రాథమిక వ్రాత పరీక్ష, శారీరక సామర్థ్య పరీక్షలు, తుది వ్రాత పరీక్షలు పూర్తయ్యాయని తెలిపారు. ఇందులో ఎంపికైన తమకు మెడికల్ పరీక్షలు నిర్వహించే సమయంలోనే కోర్టు స్టే ఆర్డర్ తో తమకు మెడికల్ పరీక్షలు నిలిపివేశారని తమ వినతిపత్రంలో తెలిపారు. గత మూడు నెలలుగా అభ్యర్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తాము ఉద్యోగ సాధన కోసం కొన్ని సంవత్సరాలుగా కోచింగ్ స్టడీ సెంటర్లలో అప్పులు చేసి చదువుకున్నామని తమ ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఉద్యోగము వచ్చిందని సంతోషించిన సమయంలోనే కోర్టు కేసు కారణంగా మాకు ఉద్యోగాలు ఎప్పుడు వస్తాయో తెలియక తాము తమ కుటుంబ సభ్యులు మానసిక వేదనకు గురి అవుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన తమకి ఇప్పటికే చాలా సమయం వృధా అయినదని తెలిపారు. కాబట్టి ప్రభుత్వంతో చర్చించి తమకు న్యాయం చేయాలని అభ్యర్థులు ఎమ్మెల్యేను తమ వినతిపత్రం ద్వారా కోరారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జాబు క్యాలెండర్ ప్రకారం పోలీస్ ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ వచ్చే సంవత్సరం మార్చిలో ఉన్నందువల్ల ఎంపికైన అభ్యర్థులు అందరిని ముందుగానే శిక్షణకు పంపించి న్యాయం చేయాలని కోరారు లేనిచో రాబోయే నోటిఫికేషన్ లో ప్రస్తుతం ఉన్న పోస్టులన్నీ బ్యాక్లాగ్ అవటం జరుగుతుందని వినతి పత్రంలో తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా ప్రయత్నిస్తానని తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఉద్యోగులకు ఎంపికైన అభ్యర్థులు కట్ట ఉదయ్ కిరణ్, మంద్ర శివకృష్ణ, గంగాపురం శ్రీకాంత్, కడ్తాల వినయ్ కుమార్, తూర్పుంటి మహేష్, చింతకింది శ్రీకాంత్, బోయరాజు, వంకుడోతు సంతోష్ కుమార్, ఎర్ర నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సంద వెంకన్న ఆశయాలు కొనసాగించాలి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య





**సికె న్యూస్ బయ్యారం మండల ప్రతినిధి జవాజి ప్రవీణ్ కుమార్:** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ సీనియర్ నాయకులు కంబాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ సంద వెంకన్న అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంతాప సభలో గౌని ఐలయ్య మాట్లాడుతూ సంద వెంకన్న గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు. 50 సంవత్సరాలుగా పార్టీలో కొనసాగుతూ 10 సంవత్సరాలు ప్రజాప్రతినిధిగా ఎన్నికై ప్రజల సమస్యలను తీర్చడంలో ముందు నడిచాడు. పార్టీ లో అమరులు మాధవ్ అన్న, సురేష్ అన్న, దేశెట్టి రామచంద్రయ సహచర్యంలో అజ్ఞాత జీవితం గడిపాడు. కంబాలపల్లి గ్రామంలో పోడు భూములు కొట్టించడంలో వాటిని పేద ప్రజలకు పంచడంలో అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కారంలో ముందు నడిచేవాడు .అజ్ఞాత జీవితంలో ఉన్నప్పుడు అనేక ఆటుపోట్లు ఎదుర్కొని కంబాలపల్లి గ్రామంలో ఆయన ఇల్లు షెల్టర్ జోన్ గా ఉండేది. పార్టీ పెద్ద నాయకులందరూ కూడా ఆయన ఇంటికి వస్తూపోతూ ఉండేవారు. ఇది తెలుసుకున్న పోలీసులు అనేకసార్లు ఆయనపై, ఆయన కుటుంబం పై దాడులు కొనసాగించిన నిర్బంధం అమలు చేసిన మొక్కవోని దీక్షతో పార్టీ తోనే నడిచాడు. వృద్ధాప్యం మీద పడ్డప్పటికీ పార్టీ కార్యక్రమాలు చురుగ్గా పాల్గొనేవాడు. ఆయన చనిపోయే నాటికి గ్రామ పోడు సంఘ కన్వీనర్ గా ఉన్నాడు. ప్రజల మధ్య సమస్యల పరిష్కారంలో, గ్రామ సమస్యల పరిష్కారంలో చాలా చురుగ్గా పాల్గొని సమస్యలు పరిష్కరించేవాడు. ఆయన విప్లవ జీవితం నేటి యువతరానికి ఆదర్శనీయమని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ పార్టీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న ప్రజాపంద జిల్లా కార్యదర్శి చిన్న చంద్రన్న ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి మైస శ్రీనివాసులు మాజీ జెడ్పిటిసి సభ్యులు జిన్నా రెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడారు. అనంతరం గ్రామంలో అంతిమయాత్ర నిర్వహించారు .ఇంకా ఈ సంతాప సభలో వివిధ పార్టీల ముఖ్య నాయకులు మోకాల మురళీకృష్ణ, గుజ్జు దేవేందర్, శివారపు శ్రీధర్ ఈడం పాక శ్రీశైలం ,కొత్తపల్లి రవి, పొమ్మన్న ,హలవతు లింగ్య ,ఎస్కే తాజ్ పాషా, బాబన్న, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి ఊకె పద్మ, పైండ్ల యకయ్య, బట్టు బిన్నమ్మ, చైతన్య, బోనగిరి మధు తదితరులు పాల్గొన్నారు.




# ప్రమాదాలు జరుగుతున్నాయి..! ప్రాణాలు పోతున్నాయి..!! పరిష్కరించకుంటే ఎలా..?!!

- రోడ్డు పరిస్థితి చూసి స్పందించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య..!!



**సికె న్యూస్ బయ్యారం మండల ప్రతినిధి ప్రవీణ్ కుమార్**

స్పాట్ నుండే పోన్ చేసి..! తక్షణమే సమస్య పరిష్కరించాలంటూ అధికారులకు సూచన..!!

ఇల్లందు నుండి బయ్యారంలో ఓ..కార్యక్రమంలో పాల్గొనేందుకు వెలుతున్న క్రమంలో కొత్తపేట గందంపల్లి వద్ద రోడ్డు పరిస్థితి అధ్వాన్నంగా ఉండడంతో వాహనందిగి పరిశీలించిన ఎమ్మెల్యే కనకయ్య.. జరుగుతున్న ప్రమాదాల గురించి, ప్రజల ఇబ్బందుల గురించి వివరించిన కాంగ్రెస్ నాయకులు భూక్య ప్రవీణ్ నాయక్ వెంటనే డిఈ కి పోన్ చేసి విషయం వివరించిన ఎమ్మెల్యే కనకయ్య, తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఏఈ ని పంపించాలని తెలిపిన ఎమ్మెల్యే కనకయ్య ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పందించిన తీరుపట్ల సంతోషం వ్యక్తం చేసిన ప్రజలు..

# బాలికల వసతి గృహం లో దుప్పట్ల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య....





**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 24 :**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని బీసీ కాలనీ ఆరో వార్డులో ప్రభుత్వ బాలికల వసతి గృహంలో విద్యార్థినిలకు శీతాకాలన్ని దృష్టిలో ఉంచుకొని టిడిపి సీనియర్ నాయకుడు మచ్చ నరసింహ సహకారం తో ఆదివారం రోజు ఉదయం దుప్పట్ల(బ్లాంకెట్స్)పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ దుప్పట్లను బీర్ల ఐలయ్య చేతుల మీదుగా విద్యార్థినిలకు పంపిణీ చేశారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో కవులు, కళాకారులను ఆదుకుంటాం : మంత్రి జూపల్లి కృష్ణారావు





**కూచిపూడి నృత్యం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క**

**రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**సీ కే న్యూస్ ప్రతినిధి / కొల్లాపూర్ :**

గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం కూచిపూడి నృత్యం కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , మంత్రి సీతక్క ముఖ్య అతిథులుగా హాజరయ్యారు అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ కవులు, కళాకారులకు సాహితివేత్తలకు తగిన గుర్తింపు ఇవ్వడంతో పాటు వారికి సంపూర్ణ సహకారం అందించేందుకు కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో భారత్ అర్ట్స్ అకాడమీ ఆద్వర్యంలో కూచిపూడి కళాకారులతో చిన్నారులు తమ మహా బృంద నాట్యంతో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించడం సంతోషం అనీ ఆయన అన్నారు చిన్నారుల నృత్యం చూపరులను ఆకట్టుకుంది అంటూ కూచిపూడి కళారంగంలో విశేష సేవలందిస్తున్న పలువురు కళాకారులను సత్కరించి, సేవలను కొనియాడారు అలాగే సీ ఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సాహితీ సౌరభ వికాసానికి కృషి చేస్తుందని, ప్రతిభ కలిగిన కళాకారులకు పురస్కారాలు ప్రోత్సాహకాన్ని అందిస్తామన్నారు కార్యక్రమానికి విచ్చేసిన మంత్రులు జూపల్లి,సీతక్క లను భారత్ ఆర్ట్స్ అకాడమీ అధ్వర్యంలో కార్యక్రమ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# ఎడమవైపు తిరిగి నిద్రిస్తే.. ఆ సమస్యలన్నీ పరార్...!

నిద్రించే భంగిమ కూడా మీ ఆరోగ్యంపై( ప్రభావం చూపుతుందని మీకు తెలుసా? ముఖ్యంగా ఎడమ వైపున పడుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఎడమ వైపునకు తిరిగి పడుకోవడం ఎందుకు ముఖ్యమో తెలుసుకుందాం, ,

మన ఆరోగ్యం, శ్రేయస్సు అనేది తగినంత నిద్ర పొందడంపై ఆధారపడి ఉంటుంది. మన శరీరం విశ్రాంతి తీసుకుని రీఛార్జ్ అయ్యేందుకు నిద్ర ముఖ్యం. అయితే కొంతమంది వివిధ రకాలుగా పడుకుంటారు. పడుకునే విధానం ఆధారంగా కూడా.. మన ఆరోగ్యం మీద ప్రభావం ఉంటుంది.

ఎడమ వైపు నిద్రపోతే మంచిది కాదని కుడివైపు నిద్రపోతే మంచిదని పూర్వీకులు వెల్లడించారు. ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల గురక తగ్గుతుంది. ఎడమ వైపు తిరిగి పడుకుంటే మంచి రక్త ప్రసరణ జరుగుతుంది. గర్భాశయం, పిండం, మూత్రపిండాలకు అవసరమైన రక్తం అందుతుంది. అయితే మన పూర్వీకులు పెట్టిన నియమాలు, సాంప్రదాయాలు నేటి తరానికి చాదస్తంగా కనిపించవచ్చు.. కానీ ఆ నియమాల్లో శాస్త్రీయ కోణం దాగి ఉందని ఇప్పటికే అనేక విషయాల్లో రుజువైన సంగతి తెలిసిందే. ఇక ఆహారం తినే విషయంలోనే కాదు..శరీరానికి విశ్రాంతినిస్తూ నిద్ర పోయే విషయంలో కూడా మన పెద్దలు కొన్ని నియమాలను పెట్టారు.

తల తూర్పు వైపు పెట్టి పడుకోవాలని కుదరకపోతే దక్షిణం వైపు తలపెట్టి పడుకోవాలని చెప్పారు.. అంతేకాని.. ఉత్తరం వైపు తలపెట్టి పడుకోకూడదని నియమం పెట్టారు. ఇక కుడివైపు నిద్రపోవడం మంచిది కాదని.. ఎడవైపు మాత్రమే నిద్రపోవాలని కూడా చెప్పారు. భోజనం చేసిన అనంతరం జీర్ణం చెయ్యటానికి జఠరాగ్ని యాక్టివేట్ అవుతుంది. మెదట మెదడు లోని రక్తం , తర్వాత ఇతర అవయవాల్లోని రక్తమంతా తిన్న ఆహారాన్ని పచనం చేయడానికి పొట్ట భాగానికి చేరుతుంది.

అపుడు మెదడు విశ్రాంతిని కోరుకుంటుంది. అందువలన నిద్ర వస్తుంది. తగినంత నిద్ర విశ్రాంతి శరీరానికి మంచిది. ఉదయం లేక మధ్యాహ్న భోజనం తర్వాత 30 నుండి 40 నిమిషాల వరకు ఖచ్చితంగా నిద్ర పోవలెను. ఏ కారణం చేతనైనా విశ్రాంతి తీసుకునే అవకాశం లేని వారు కనీసం 10 నిమిషాల పాటు వజ్రాసనం వేయాలి. ఇక రాత్రి భోజనం తర్వాత వెంటనే నిద్ర పోకూడదు. కనీసం రెండు గంటల గ్యాప్ ఇచ్చిన అనంతరం నిద్రపోవాలి.రాత్రి భోజనం చేసిన వెంటనే నిద్రపోతే డయాబెటీస్, హార్ట్ ఎటాక్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.

**పడుకునే విధానం**

ఎడమ ప్రక్కకు తిరిగి , ఎడమ చెయ్యి తలకిందకు వచ్చే విధంగా పడుకొని విశ్రమించాలి . ఇలా నిద్రపోవడాన్ని వామ కుక్షి అవస్థలో విశ్రమించటం అంటారు. ఎవరైనా అలసటకు గురైనప్పుడు ఇలా ఎడమ వైపున తిరిగి పడుకుంటే అలసట తొలగి పోతుంది. మిగతా రోజంతా ఉత్సాహంగా పనులు చేసుకుంటారు.

**ప్రయోజనాలు..**

గర్భిణీ స్త్రీలకు మంచి రక్త ప్రసరణ జరుగుతుంది. గర్భాశయంకు , కడుపులోని పిండానికి, మూత్ర పిండాలకు చక్కని రక్త ప్రసరణ జరుగును . వెన్ను నొప్పి , వీపు నొప్పుల నుండి ఉపశమనం కలుగుతుంది. భోజనం తర్వాత జరిగే జీర్ణక్రియలో సహాయ పడుతుంది . వీపు , మెడ నొప్పులున్నవారికీ ఉపశమనం ఇస్తుంది. శరీరంలో వున్న విష, వ్యర్ధ పదార్ధలని తొలగించే రసాయనాలకు తోడ్పడుతుంది . కాలేయం, మూత్ర పిండాలు సక్రమంగా పని చేస్తాయి . జీర్ణ ప్రక్రియ సక్రమంగా జరుగుతుంది. గుండెకు శ్రమ తగ్గి సక్రమంగా పని చేస్తుంది. ఉదయం అలసట లేకుండా ఉత్సాహంగా వుంటారు.

**గురకకు చెక్**

చాలా మంది గురకపెట్టి నిద్రిస్తుంటారు. దీని వల్ల ఎదుటి వరికి ఇబ్బంది ఏర్పడుతుంది. కానీ ఎడమ వైపు తిరిగి పడుకోవడం వల్ల శ్వాసనాళాలు తెరిచి ఉంచడం వల్ల గురక రాకుండా నిరోధిస్తుంది. గర్భిణులు కూడా ఎడమ వైపు తిరిగి పడుకోవవడం వల్ల కడుపులో పిండం, కిడ్నీలకు రక్తప్రసరణ బాగా జరిగి ఆరోగ్యం బాగుంటుంది. దీని వల్ల వారికి ఇతర సమస్యలు రాకుండా చేయడంలో ఇది పరోక్షంగా సాయపడుతుంది. అందుకే మనం ఎడమ వైపు తిరిగి పడుకోవడానికి ప్రయత్నిస్తే మంచి ఫలితాలు ఉంటాయి.

**క్లీనింగ్**

ఎడమ వైపు తిరిగి పడుకోవడం వల్ల మన శరీరంలోని మలినాలు బయటకు పంపించేందుకు మన జీర్ణవ్యవస్థ బాగా పనిచేస్తుంది. ఆరోగ్య పరిరక్షణకు ఇది ఎంతగానో దోహదపడుతుంది. అందుకే అందరు ఎడమ వైపు తిరిగి పడుకునేందుకు ప్రయత్నించడం వల్ల మన రోగ నిరోధక వ్యవస్థ మెరుగుపడుతుంది. దేహ రక్షణకు ఇలాంటి అలవాటు చేసుకుంటే మనకే మంచిది. ఇన్ని రకాల సమస్యల నుంచి విముక్తి కలిగించంలో ఎడమ వైపు తిరిగి పడుకోవడం సాయపడుతుందని తెలుసుకుని ఆ దిశగా ప్రయత్నించి రోగాలను దూరం చేసుకోండి.

## నేరేడు పండు ప్రయోజనాల్లో మెండు..

# తెలిస్తే వదిలిపెట్టరు!

### మధుమేహులకు మేలు చేసే పండు ఇది

### ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సీ లభ్యం

### జీర్ణప్రక్రియ, గుండె పనితీరును పెంచుతుంది

వర్షాకాలంలో విరివిగా, చౌకగా లభించే పండ్లలో నేరేడు పండు ఒకటి. దీన్నే జామూన్ అని కూడా అంటారు. నల్లగా, నిగనిగలాడుతూ కనిపించే ఇవి రుచిలో అద్భుతంగా ఉంటాయి. రుచిలోనే కాదు పోషకాలు కూడా మెండుగా ఉంటాయి. ఏటా కనీసం ఓ రెండు నేరేడు పండ్లు అయినా తినాలని, దీనివల్ల కాలేయ శుద్ధి జరుగుతుందని పెద్దలు కూడా చెబుతుంటారు. అసలు నేరేడు పండ్లలో ప్రయోజనాలు గురించి తెలిస్తే వాటిని తినకుండా ఉండలేరు. ఈ పండ్లలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ. కనుక మధుమేహులతోపాటు అందరూ హ్యాపీగా తినేయవచ్చు. ఇవి మధురంగానే ఉన్నప్పటికీ రక్తంలోకి చక్కెరలు వెంటనే విడుదల కావు. నిదానంగా విడుదల అవ్వడం వల్ల బ్లడ్ షుగర్ పెరగదు.

జామూన్ లో ఉండే జాంబోలిన్, ఎల్లాజిక్ యాసిడ్ ఇన్సులిన్ సెన్సిటివీని పెంచి బ్లడ్ షుగర్ ను నియంత్రిస్తాయి. టైప్ 1తోపాటు, టైప్2 డయాబెటిస్ కంట్రోల్ చేయడానికి ఇది మంచి పండు. జామూన్ లో యాంటీ ఆక్సిడెంట్లు అయిన యాంథోసియానిన్స్ ఉంటాయి. ఫ్రీరాడికల్స్ ను తొలగించడంలో ఇది సాయపడుతుంది. ఆక్సిడేటెవ్ స్ట్రెస్, ఇన్ ఫ్లమ్మేషన్ ను తగ్గిస్తుంది.

జామూన్ పాంక్రియాస్ ను స్టిమ్యులేట్ చేసి మరింత ఇన్సులిన్ ను ఉత్పత్తి చేస్తుందని కొన్ని అధ్యయనాలు వెల్లడించాయి. బ్లడ్ షుగర్ నియంత్రణకు ఇన్సులిన్ కీలకంగా పనిచేస్తుంది.

జామూన్ లోని బయో యాక్టివ్ కాంపొండ్లు.. మధుమేహం



కారణంగా తలెత్తే డయాబెటిక్ నెఫ్రోపతీ, డయాబెటిక్ రెటీనోపతి, న్యూరోపతి సమస్యల నియంత్రణకు సాయపడతాయి.

నేరేడు పండ్లలో జీర్ణప్రక్రియ సామర్థ్యాలను పెంచే గుణాలు ఉన్నాయి. కనుక జీర్ణ సంబంధ సమస్యలు ఉన్న వారు దీన్ని తినాలి.

వ్యాధి నిరోధక శక్తిని పెంచడంలోనూ జామూన్ సాయపడుతుంది. ఎందుకుంటే ఇందులో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సీ కూడా లభిస్తుంది. దీన్ని రోజూ తినడం వల్ల వ్యాధులు, ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది.

జామూన్ లో కేలరీలు చాలా తక్కువ. కనుక బరువు పెరగరు. పైగా బరువు తగ్గించుకోవాలని అనుకునేవారికి ఇదొక ఆప్షన్.

యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో కెమికల్స్ ఉండడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గించి, గుండెకు మేలు చేస్తుంది.

# గుండెపోటుకు ముఖ్య కారణం ఇదేనట..! తాజా అధ్యయనంలో వెల్లడి

### ఢిల్లీలోని జీబీ పంత్ ఆసుపత్రి వైద్యుల బృందం రీసెర్చ్

### 930 మంది హృద్రోగ బాధితులను పరిశీలించి రిపోర్ట్

### అందులో 92 శాతం మంది ఒత్తిడితో బాధపడుతున్నట్లు వెల్లడి



గుండెపోటు మరణాలతో పాటు హృద్రోగ సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రులలో చేరే వారి సంఖ్య ఇటీవలి కాలంలో పెరుగుతోంది. చిన్నాపెద్దా తేడా లేకుండా గుండెపోటుతో హఠాత్తుగా కుప్పకూలిపోతున్న సంఘటనలు పెరుగుతున్నాయి. దీనిపై ఢిల్లీలోని జీబీ పంత్ ఆసుపత్రి వైద్యుల బృందం చేసిన పరిశోధనలో గుండెపోటుకు ప్రధాన కారణం ఒత్తిడేనని తేలింది. తాజాగా జరిగిన ఈ పరిశోధనా ఫలితాలను ఇండియన్ హార్ట్ జర్నల్ ప్రచురించింది. హృద్రోగ సమస్యలతో ఆసుపత్రిలో చేరిన రోగులపై జీబీ పంత్ ఆసుపత్రి వైద్యుల బృందం అధ్యయనం చేసింది. తీవ్రమైన, స్వల్ప గుండెపోటుతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరిన 903 మంది రోగుల ఆరోగ్య పరిస్థితిని నెల రోజుల పాటు శాస్త్రీయ పద్ధతిలో వైద్యులు పరిశీలించారు. రోగులలో మొత్తం 92 శాతం మంది ఒత్తిడితో బాధపడుతున్నట్లు తేలిందని చెప్పారు. వారిలో కొంతమంది అధిక ఒత్తిడితో మరికొందరు స్వల్ప స్థాయి ఒత్తిడితో బాధపడుతున్నారని తేల్చారు. మరీ ముఖ్యంగా ఒత్తిడితో బాధపడుతున్న వారిలో యువతే ఎక్కువగా ఉందని వివరించారు.

మారుతున్న జీవనశైలి వల్ల వ్యక్తిగతంగా, వృత్తిపరంగా చాలామంది ఒత్తిడితో బాధపడుతున్నారని, ఈ ఒత్తిడి గుండెపోటుకు దారితీస్తోందని ఈ అధ్యయనానికి నేతృత్వం వహించిన డాక్టర్ మోహిత్ గుప్తా వెల్లడించారు. గుండె పనితీరుపై ఒత్తిడి తీవ్ర ప్రభావం చూపిస్తోందని ఆయన వివరించారు. ఆసుపత్రిలో చేరిన రోగులలో ఎక్కువ మంది అక్యూట్ మయోకార్డియల్ ఇన్ఫారెక్షన్ (తీవ్రమైన గుండెపోటు)కు గురైనట్లు చెప్పారు. ఇందులో 53 శాతం సివియర్ హార్ట్ ఎటాక్‌కు గురికాగా, 38 శాతం ఓ మోస్తరు గుండెపోటుకు గురైనట్లు పేర్కొంది. ఒత్తిడికి తద్వారా హృద్రోగ సమస్యలు పెరగడానికి ధూమపానం, మద్యపానం, వ్యాయామం లేకపోవడం, బీపీ, ఇన్సులిన్ తగ్గడం తదితర కారణమని ప్రొఫెసర్ డాక్టర్ మోహిత్ గుప్తా వివరించారు.

# ఈ సంకేతాలు ఉంటే.. మీరు ఆరోగ్యంగా ఉన్నట్టే

### ఉదయం నిద్ర లేవగానే ఉల్లాసంగా అనిపించాలి

### భారంగా, బద్ధకంగా, అలసటగా ఉండకూడదు

### కురులు, కంటి సమస్యలు కనిపించకూడదు

### నెలవారీ రుతుక్రమం సరైన సమయానికి రావాలి

నిజంగా మనం ఆరోగ్యంగా ఉన్నామా? లేదా? ఎవరికి వారే దీన్ని తెలుసుకోవచ్చు. మనం ఎంత ఆరోగ్యవంతులమో మన శరీరమే చెబుతుంటుంది. ఆ సంకేతాలను పట్టుకుంటే చాలు సులభంగా అర్థం చేసుకోవచ్చు. ఈ సంకేతాల ఆధారంగా అవసరమైతే జీవనశైలి, ఆహారంలో మార్పులు చేసుకోవచ్చు.

చక్కని ఆరోగ్యానికి మంచి నిద్ర ఎంతో అవసరం. మంచి నిద్ర అంటే.. ఉదయం లేచిన తర్వాత నీరసంగా, అలసటగా, బద్ధకంగా, అశక్తంగా అనిపించకూడదు. ఉదయం నిద్ర లేచిన తర్వాత ఉల్లాసంగా, ఎంతో హాయిగా ఉండాలి. అలా అనిపిస్తే నిద్ర సైకిల్ మెరుగ్గా ఉన్నట్టు అర్థం. తగినంత సమయం నిద్ర పోతున్నారని అర్థం. ఉదయం లేచిన తర్వాత ఉల్లాసంగా లేకపోతే, తగినంత సమయం నిద్ర పోతున్నదీ, లేనిదీ గమనించుకోవాలి. తగినంత సమయం నిద్రించినా కానీ, అసలటగా, మగతగా అనిపిస్తుంటే శారీరక శ్రమ, పోషకాహారం లోపించినట్టు అర్థం చేసుకోవచ్చు.

శిరోజాల సమస్యలు నేటి తరంలో ఎక్కువగా కనిపిస్తున్నాయి. అవి జన్యు సంబంధితం అని అనుకుంటుంటారు. కాలుష్యం అని భావిస్తుంటారు. పోషకాహారం లోపించినా, ఒత్తిడి



ఎక్కువైనా శిరోజాలు రాలిపోతాయని గుర్తు పెట్టుకోవాలి. మీ శిరోజాలు ఆరోగ్యంగా ఉండి, జుట్టు రాలే సమస్య లేకపోతే ఆరోగ్యంగా ఉన్నట్టే. శరీరం నుంచి వ్యర్థాలు మూత్రం ద్వారా బయటకు పోతాయి. మూత్రం రంగు స్పష్టంగా ఉంటే శరీరంలో నీటి పరిమాణం తగినంత ఉన్నట్టుగా అర్థం చేసుకోవాలి. డీటాక్సిఫికేషన్ ప్రక్రియ సజావుగా సాగుతుందని అర్థం. మూత్రం లేత పసుపు లేదా పారదర్శక రంగు కాకుండా మరీ ముదురు పసుపు, ఇతర రంగుల్లో వస్తుంటే అనారోగ్య సమస్యలకు సూచికగా భావించొచ్చు.

రోజువారీ మల విసర్జన సాఫీగా సాగిపోవాలి. ఈ కార్యక్రమం కోసం కష్టపడకూడదు. దానంతట అదే సంకేతం వచ్చి, విసర్జనకు వెళ్లేట్టు ఉండాలి. ఏరోజుకారోజు పెద్ద పేగు నుంచి మలం మలాశయంలోకి వచ్చి విసర్జితం అవుతుంటే.. జీర్ణ వ్యవస్థ క్రియలు సాఫీగా సాగిపోతాయి. లేదంటే పొట్ట ఉబ్బరం, గ్యాస్ తదితర సమస్యలు వేధిస్తాయి.

రోజువారీ కార్యకలాపాలను ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసుకుంటూ.. వ్యాయామం కూడా చేసుకుంటూ ఉంటే, ఆ సమయంలో నొప్పులు, ఇతర ఇబ్బందులు లేకపోతే ఆరోగ్యంగా ఉన్నట్టు భావించొచ్చు. నోటి ఆరోగ్యం కూడా మొత్తం ఆరోగ్యంలో భాగం. నోటికి సంబంధించి ఎలాంటి సమస్యలు ఉండకూడదు. రోజులో రెండు సార్లు బ్రష్ చేసి, గార్గిలింగ్ చేసే వారికి ఈ సమస్యలు రావు. మహిళల్లో రుతుసరి (రుతు చక్రం) నెలవారీ క్రమం తప్పకుండా ఒకే సమయానికి వస్తుంటే వారు ఆరోగ్యంగా ఉన్నట్టుగానే భావించొచ్చు. రోజువారీ ప్రాణాయామం లేదా యోగా లేదా వాకింగ్ లేదా ఇతర వ్యాయామాలు చేసే క్రమం తప్పని అలవాటు ఉన్నవారు కూడా ఆరోగ్యవంతులుగానే భావించొచ్చు. కళ్లు పొడిబారిపోవడం, కళ్లు ఎర్రబడడం, లేదా కంటి దురదలు వంటి సమస్యలు లేకపోతే కంటి ఆరోగ్యం సరిగ్గానే ఉన్నట్టు భావించాలి.

ఒక వయసు అంటే 40 ఏళ్లు దాటిన వారిలో మోకాలు, ఇతర కీళ్ల సమస్యలు కనిపించొచ్చు. కానీ, సమతులాహారం తీసుకుంటే, శారీరక, కండరాలు బలోపేతం అయ్యే వ్యాయామాలు చేస్తే ఇవి ఉండవు.



సమంత దిమ్మతిరిగే ప్రదర్శన

# ఊరమాస్ గెటప్ లో చైతూ.. తండేల్ లుక్ అదుర్స్!



అక్కినేని హీరో యువసామ్రాట్ నాగచైతన్య.. ఫలితంతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో దూసుకెళ్తున్నారు. వైవిధ్యమైన చిత్రాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు అన్ని జానర్లు టచ్ చేసిన ఆయన.. ప్రస్తుతం చందూ మొండేటి దర్శకత్వంలో తండేల్ మూవీ చేస్తున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు కొందరి మత్స్యకారుల నిజజీవిత కథ ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో నాగచైతన్య.. ఓ మత్స్యకారుడి పాత్రలో కనిపించనున్నారు. ఇటీవలే షూటింగ్ ప్రారంభమైన ఈ చిత్రంలోని పాత్ర కోసం తనను తాను చాలా మార్చుకున్నారు చైతూ. జాలరిగా రగ్డ్ లుక్‌లో ఆయన సినిమాలో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ కర్ణాటక, ఉడిపిలోని మల్పే పోర్టులో జరుగుతోంది. తాజాగా షూటింగ్ లొకేషన్ లోని నాగచైతన్యకు సంబంధించిన ఓ ఫొటో సోషల్ మీడియాలో లీక్ అయింది. ఆ ఫొటోలో చైతూ ఊరమాస్ లుక్ లో కనిపిస్తున్నారు. పొడవాటి జుట్టు, మందపాటి గడ్డం, పెద్ద బొట్టుతో డీ-గ్లామర్ లుక్ లో కనిపిస్తున్నారు. అయితే చైతూ ఫొటోను ఆయన అభిమానులు తెగ షేర్ చేస్తున్నారు. ఊరమాస్ లుక్ లో సూపర్బ్ గా ఉన్నారంటూ కామెంట్లు పెడుతున్నారు.

2018లో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి కొంత మంది మత్స్యకారులు ఉపాధి కోసం గుజరాత్ వెళ్లారు. అక్కడ ఒక కంపెనీ తరపున సముద్రంలోకి చేపల వేటకు వెళ్లారు. అయితే వారంతా అనుకోకుండా పాకిస్థాన్ జలాల్లోకి వెళ్లిపోయారు. దీంతో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు చెందిన 22 మంది మత్స్యకారులను పాకిస్థాన్ సెక్యూరిటీ ఏజెన్సీ బంధించి జైలుకు పంపించింది. అయితే ఈ 22 మందిని విడిపించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్పటి సెంట్రల్ ఫారిన్ మినిస్టర్ సుష్మా స్వరాజ్‌ను సంప్రదించింది. ఆమె పాకిస్థాన్ ప్రభుత్వంతో చర్చలు జరిపి 22 మంది మత్స్యకారులను విడిపించారు. అయితే ఈ ఘటన ఆధారంగా రాసుకున్న కథతో ఇప్పుడు చైతూ తండేల్ తెరకెక్కుతోంది. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాస్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో నాగచైతన్య సరసన సాయి పల్లవి హీరోయిన్‌గా నటిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.



జాన్వీ సౌందర్య భంగిమతో ఆశ్చర్యపరిచింది

# టాలీవుడ్ లాగే అక్కడా అలాంటి ఎదురుదెబ్బే!



అన్నీ ఉన్నా కొన్నిసార్లు టైం కలిసి రాకపోతే? ఎవరు మాత్రం ఏం చేయగలరు. ఆ టైమ్ వచ్చే వరకూ వెయిట్ చేయడం తప్ప చేసేదేం లేదు. ప్రస్తుతం తాప్సీ కెరీర్ విషయంలో అలాగే అనిపిస్తుంది. ఎంతో సంతోషంగా రంగుల ప్రపంచంలోకి అడుగు పెట్టింది. దశాబ్ధం ప్రయాణాన్ని పూర్తి చేసింది. తెలుగులో 'ఝుమ్మంది నాదం' చిత్రంతో లాంచ్ అవ్వగా..బాలీవుడ్ లో ఛష్మీ బద్దూర్ తో ఎంట్రీ ఇచ్చింది. ఈ రెండు గాక తమిళ్..మలయాళంలో సైతం ఒక్కో సినిమా చేసుకుంటూ వెళ్లింది. మరి ఎక్కడైనా సక్సెస్ అయిందా? అంటే కెరీర్ లో చెప్పుకొదగ్గ బ్లాక్ బస్టర్ చిత్రాలంటూ ఏవీ కనిపించలేదు. తెలుగులో అవకాశాలు వస్తున్నా...విజయాలు రావడం లేదని వస్తోన్న అవకాశాల్ని సైతం కాదని బాలీవుడ్ లో మళ్లీ రీ లాంచ్ అయింది. అప్పటి నుంచి అక్కడే సినిమాలు చేస్తోంది. ఎన్నో సినిమాలు చేసింది. ఎంతో మంది స్టార్లతో పనిచేసింది. చివరికి సొంతంగా నిర్మాణ సంస్థని సైతం స్థాపించింది. 'డంకీ', 'సలార్'.. అయినా తగ్గని 'యానిమల్' కలెక్షన్స్! మరి అక్కడ అమ్మడు సాధించింది ఏదైనా ఉందా? అంటే అక్కడా సైలెంట్ గా ఉండాల్సిన సన్నివేశమే కనిపిస్తుంది. ఇదంతా 'డంకీ' విజయం గతంలా మార్చేస్తుంది అనుకుంటే? అక్కడా ఫలితం ఆశాజ నకంగా కనిపించడం లేదు. భారీ అంచనాల మధ్య 'డంకీ' రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. 'పఠాన్'..'జవాన్' విజయాల తర్వాత షారుక్ ఫుల్ స్వింగ్ లో ఉండటంతో డంకీతోనూ 1000 కోట్ల వసూళ్లు తెచ్చే సినిమా అవుతుందని అంచనాలుండేవి.

కానీ 200 కోట్లు కూడా తేవడం కష్టంగా కనిపిస్తుంది. తొలి రోజు ఓపెనింగ్స్ కూడా పెద్దగా కనిపంచలేదు. ఈ సినిమా కంటే టైగర్ 3 వసూళ్లు ఎంతో మెరుగ్గా ఉన్నాయి. ఇక ఈ సినిమాపై తాప్సీ ఎన్నో ఆశలు పెట్టుకుంది. కానీ ఈసారి కూడా నిరాశ తప్పలేదు. 'డంకీ'తో ఫాంలోకి రావచ్చని చాలా ఆశలే పెట్టుకుని వెయిట్ చేసింది. కానీ ఫలితం మాత్రం అంతకంతకు నిరాశనే మిగిల్చింది. అలాగని తాప్సీ పెర్ఫార్మెన్స్ ని తీసేయడానికి లేదు. తన పాత్రకి నూరు శాతం న్యాయం చేసింది. తొలుత ఆ పాత్రకి న్యాయం చేయగలదా? అన్న సందేహం తెరపైకి వచ్చింది. కానీ సినిమా చూసిన తర్వాత ఆ పాత్రకి తాప్సీ మాత్రమే న్యాయం చేయగలదని ప్రూవ్ చేసింది. పాత్ర పరంగా పేరు పెట్టడానికి లేదు. కానీ ఫలితం పరంగా తాప్సీకి మరోసారి నిరాశ తప్పనట్లే కనిపిస్తోంది.